తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :240 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 13 శుక్రవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

# వన్ నేషన్ వన్ ఎలక్షన్

## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

## పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12తెలుగు వెలుగు:**

జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే.

వివరాలు 2లో



## మంత్రి జ్యోతిరాధిత్య సింధియాపై

# అనుచిత వ్యాఖ్యలు

## క్షమాపణలు చెప్పిన కళ్యాణ్‌బెనర్జీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**



టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ. డిజాస్టర్ మేనేజ్మెంట్ బిల్లుపై బుధవారం చర్చ జరిగిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. ఓ బిల్లుపై చర్చ సమయంలో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ఆ సమయంలో కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. జ్యోతిరాధిత్య అందాన్ని వర్ణించారు. ఆ ఆవేశంలోనే ఆయన లేడీ కిల్లర్ అంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి తప్పుపట్టారు. ఎంపీ కళ్యాణ్ బెనర్జీ క్షమాపణలు చెప్పాలని సింథియా డిమాండ్ చేశారు. అయితే టీఎంసీ ఎంపీ కళ్యాన్ బెనర్జీ.. లిఖితపూర్వకంగా క్షమాపణలు చెప్పినట్లు గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. బుధవారం జరిగిన ఘటన దురదృష్టకరమని, ఎవరు కూడా వ్యక్తిగత ఆరోపనలు చేయరాదు అన్నారు. మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు అని, అది వారి హుందాతనాన్ని భంగపరుస్తుందని తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డి

# ఢిల్లీ పర్యటన

## పలువురు కేంద్రమంత్రులతో భేటీ

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సీఎం భేటీ

## రాహుల్ గాంధీతో భేటీ అయ్యే అవకాశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12తెలుగు వెలుగు:**

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్? పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై అధిష్ఠానంతో చర్చించే ఛాన్స్ ఉంది. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలతో ఇవాళ రాత్రి రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్ లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

## రైతుకు బేడీలు వేయడం

# అమానవీయం

## రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనం

## లగచర్ల రైతులకు అండగా ఉంటాం

## గవర్నర్ కూడా అంశంపై విచారణకు ఆదేశించాలి

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తోందని.. బేడీలు వేసి అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. 'హీర్యా నాయక్‌తోపాటు లగచర్ల రైతులు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం బాగాలేదని.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి' అని కేటీఆర్ వివరించారు. రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా.. అమానవీయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకువచ్చింది. స్ట్రెచర్‌పై.. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు.

వివరాలు 2లో

## కేసీఆర్ నాయకత్వంలోనే

# బయ్యారం ఉద్యమం

## అక్కడ పరిశ్రమను ఏర్పాటు చేస్తే స్థానికులకు ఉపాధి : కవిత

**హైదరాబాద్,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**



బయ్యారం ఉక్కు-తెలంగాణ హక్కు అంటూ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తున్నాం ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2013లోనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కేసీఆర్ లేఖ రాశారని గుర్తుచేశారు. బయ్యారంలో లక్షా 41 వేలకు పైగా ఎకరాల్లో 300 మిలియన్ టన్నులకుపైగా ఐరన్ ఓర్ నిల్వలు ఉన్నాయని చెనప్పారు. అక్కడ ఉక్కు పరిశ్రమ వస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు పెరుగుతాయి అన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉందని, కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా చట్టాన్ని మాత్రం అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్రంలో పదేండ్లకు పైగా అధికారంలో

వివరాలు 2లో

## మంత్రివర్గ విస్తరణపై

# హైమాండ్‌దే నిర్ణయం

## మల్లు భట్టి విక్రమార్క

**ఢిల్లీ,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**



మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క గురువారం ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు.

వివరాలు 2లో

## ఓటర్లను ఆకర్షించేందుకు ఆప్‌ఆద్మీపార్టీ

# హామీల వర్షం

## ఎన్నికల్లో గెలిస్తే ప్రతి మహిళకు రూ.2,100

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు కీలక హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహిళలకు ఆమ్ ఆద్మీ పార్టీ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఎన్నికల్లో ఆప్‌ను గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకూ నెలకు రూ. 2,100 అందజేస్తామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. గురువారం సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'ప్రతి మహిళకు రూ. 1,000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చాము.

వివరాలు 2లో

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## కార్యకర్తల స్థానాన్ని ఆక్రమించిన వ్యూహకర్తలు

నేటి కార్పొరేట్ ప్రపంచానికి తగినట్టు రాజకీయ పార్టీలు మారుతున్నాయి. గతంలో పార్టీలోనే వ్యూహకర్తలు ఉండేవారు. పార్టీ విధానాలకు తగినట్టు ఎన్నికల్లో గెలుపు వ్యూహాలు రచించేవారు. అయితే ఇప్పుడు వారు మాత్రమే సరిపోతారని ఏ పార్టీ అనుకోవటంలేదు.. పదు నైన వ్యూహాల కోసం బయటి సంస్థలను ఆశ్రయిస్తున్నాయి. దేశంలోని చాలా రాజకీయ పార్టీలు వ్యూహకర్తల్ని, వ్యూహ సంస్థల్ని ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఎన్నికల్లో గెలిచేందుకు వారి సేవ ల్ని పొందుతు న్నాయి. ఈ క్రమంలో పార్టీల పని తీరులో, నాయకుల వ్యవహార శైలిలో మార్పు స్పష్టంగా కనిపి స్తోంది. ముఖ్యంగా సామాన్య ప్రజలతోనే కాకుండా కార్యకర్తలతో భేటీలను నాయకులు తగ్గించు కోవటం ఒక ముఖ్యపరిణామం. ఫలితంగా పార్టీ కార్యకర్తల ద్వారా పబ్లిక్ మూడ్ తెలుసుకునే పద్దతికి దూరమయ్యారు. దాంతో ప్రజలు ఏమనుకుంటున్నారో వారికి ప్రత్యక్షంగా తెలియటం లేదు. తమ వ్యూహకర్తలో, సంస్థలో ఇచ్చే సమాచారం మీదే వారు ఎక్కువగా ఆధారపడుతున్నారు. దాంతో, ఎన్నికల్లో తమకు కలిసొచ్చే పరిస్థితుల కన్నా బెడిసికొట్టే సందర్భాలే ఎక్కువని తెలంగా ణ, ఏపీ ఎన్నికలు నిరూపించాయి.!

పార్టీ టిక్కెట్లివ్వటం నుంచి ప్రచారాంశాలు, ప్రాధాన్యతలు, పదవులు, బాధ్యతల కేటాయింపు వరకు అన్నీ వ్యూహకర్తలు-సంస్థలు సర్వే జరిపి ఇచ్చే సమాచారం ఆధారంగా చేస్తున్నారు. ఒకోసారి సర్వే బూచి చూపి నాయకులతో తమ ఇష్టాయిష్టాలను అమలు చేయిస్తుంటారు. ఇక, పార్టీ గెలిస్తే తమవల్లే అంటారు...ఓడితే మాత్రం బాధ్యత వహించవు. 2019లో వైసీపీ 151 స్థానాలు గెలిస్తే, అది తమ క్రెడిట్‌గా చెప్పుకున్న ఐప్యాక్ ..2024లో అదే పార్టీ, 11 స్థానాలకు పడిపోయినపుడు ఓటమికి కూడా సమాన బాధ్యత వహించాలి కదా! కర్నాటకలో, తెలంగాణలో ఆనాడు నెలకొన్న రాజకీయ పరిస్థితులు వాతావరణం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి కారణమయ్యాయి. కానీ, అదంతా తాము నమ్ముకున్న వ్యూహకర్త గొప్పతనమనుకొని పార్టీ వ్యవస్థ మొత్తాన్ని ఆయన చెప్పుచేతల్లో పెట్టింది. ఫలితం..హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘోర పరాజ యం. కాబట్టి ప్రజాదరణ ఉండాలే తప్ప వ్యూహం పన్ని, ప్రభుత్వాధికారుల్ని బదిలీ చేసినట్టు అభ్యర్థులను అటు ఇటు మారిస్తే గెలవరు. రెండు వేల సంవత్సర మొదటి దశకం నుంచి ఈ అవలక్షణాలు మొదలయ్యాయి. పార్టీ కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల- వృత్తుల నాయకుల మాటల్ని రాజకీయ పార్టీలు పరిగణనలోకి తీసుకోవడం లేదు, నేతలకు జనంతో సంపర్కం పోయింది. నెహ్రూ, ఇందిర, వాజ్‌పేయ్ వంటి కేంద్ర నాయకులతో పాటు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ వంటి రాష్ట్ర నాయకులు వివిధ పద్ధతుల్లో జనంతో కలిసిపోయారు. ప్రజల మనోగతంపై పార్టీల స్థాయిలో మథనం జరిగేది. జనాభిప్రాయం తెలుసుకొని, అవసరాలు తీరుస్తూ వారి విశ్వాసం పొందడం ద్వారా గెలవాలనే తలంపే క్రమంగా మరుగునపడుతోంది.

పార్టీలు నియమించుకునే వ్యూహకర్తలు -సంస్థల్లోని అత్యధికులు మేనేజ్‌మెంట్ కోర్సులు చేసినవారు. కనీసం గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియను కూడా సమీపంగా చూసి ఉండరు. ప్రజల్ని కేవలం ఓటర్లుగా, ఇంకా చెప్పాలంటే మార్కెట్‌గా చూసే వారి కంటికి రాజకీయ పార్టీ ఒక కమోడిటీగా మారింది. దానిని ఎలాగైనా కొనిపించటమే వారి పని! ఇక్కడ కొనపించటమంటే జనం తో ఓట్లేయించటం. ఈ పొలిటికల్ మార్కెటింగ్ ఎవరు బాగా చేస్తే వారే ఎన్నికల మార్కెట్లో నిలబడతారు. అందుకే, వారి నైపుణ్యాల అమ్ములపొది నుంచి స్కీంలు, రిబేట్లు, డిస్కౌంట్లు, ఆఫర్లు వచ్చాయి. నవరత్నాలయినా, గ్యారెంటీలయినా..వీటి మూలాలు ఈ వ్యూహకర్తల వ్యాపారపు మెదళ్ల నుంచి పుట్టినవే. ఇండియా షైనింగ్, నుంచి బై బై బాబు వరకు, ఇంటికో ఉద్యోగం నుంచి ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని వరకు, సబ్ కే సాత్ సబ్ కా వికాస్ నుంచి బాటింగేతో కాటింగే వరకు ప్రాసలతో కూడిన నినాదాల జోరంతా వ్యూహకర్తల చలువే! నినాదాలతో ప్రజల్ని అమాయ కులను చేసి తమ వైపుకు లాక్కోవాలనుకోవటానికి బదులు.. జనం అసలు ఏం కోరుకుంటున్నారో గ్రహించి, అవి తమ విధానాలుగా ప్రకటించే చొరవ రాజకీయ పార్టీల్లో ఉండాలి. కానీ దురదృష్ట వశత్తు ఇప్పుడు వాటిలో అది తగ్గుతోంది. రాజకీయం వ్యాపారం కాదు, సేవ అనే స్పృహ లోపిస్తోం ది. వ్యూహకర్తల ఎత్తులు-జిత్తుల కన్నా ప్రజల మనోభావాలే తమ రాజకీయ మనుగడను శాసిస్తాయ నే వాస్తవాన్ని పార్టీలు మరచిపోతున్నాయి. కార్యకర్తల్ని లక్ష్యపెట్టడం లేదు.

రాజకీయ పార్టీలు ఒకప్పుడు సిద్ధాంతరీత్యా బలంగా ఉండేవి. విధానాలపై చర్చ, మేధో మథనానికి భేటీలు జరిగేవి. విధానపత్రాలు వెలువరించేది. ఎప్పటికప్పుడు శిక్షణా శిబిరాలుండేవి. 1995లో అధికార మార్పిడి తర్వాత సిఎం అయిన చంద్రబాబు, అటు ప్రజాక్షేత్రంలో నిరంతర కార్యక్రమాల్లో, ఇటు పార్టీ కార్యాలయంలో రోజూ సగటున రెండు, మూడు గంటలు గడిపేవారు. అధికారంలో ఉన్నా, దాదాపు అన్ని ప్రధాన పార్టీలకూ కార్యక్రమాలుండేవి. అట్టడుగు స్థాయి సమావేశాలు, ఇంటింటికీ వెళ్లటం, ప్రతి మనిషినీ కలవడం వంటివి తరచూ జరిగేది. వీటన్నిటి ద్వారా ప్రజలతో రాజకీయ నాయకులకు ప్రత్యక్ష బంధం ఏర్పడేది. అది వారి ఆలోచనా విధానాన్ని, పాలనా పద్ద్ధతుల్ని ప్రభావితం చేసేది. ఇప్పుడేమీ జరగట్లేదు, జరిగినా తూతూ మంత్రంగానే! కాలేజీలు, యూనివర్శిటీల్లో 'విద్యార్థి రాజకీయాల' ద్వారా యువతరం రాజకీయాల్లోకి వచ్చే మార్గమొకటి ఉండేది. అక్కడ్నుంచి యువనాయకుల్ని పార్టీలు ఎంపిక చేసుకునే 'క్యాంపస్ సెలక్షన్' పక్రియ అమలయ్యేది. ఫలితంగా ప్రజలనాడి ప్రాధాన్యత తెలిసిన యువతరం రాజకీయాల్లో క్రమంగా ఎదిగేది. పార్టీల్లో ప్రతి ఎన్నిక తర్వాత గెలుపోటముల్ని అధ్యయనం చేసే సమీక్షలుండేవి. చంద్రబాబు 27కు పరిమితమైనప్పుడు గానీ, జగన్మోహన్ రెడ్డి 11కు దిగజారినప్పుడు గానీ, కెసిఆర్ ఆరుమాసాల్లో రెండు ఎన్నికల్లో ఘోరంగా ఓడినపుడు గానీ నిజాయితీ సమీక్షలే జరుగలేదు. ఇక తప్పొప్పులు ఎలా తెలుస్తాయి? పార్టీల బలహీనతలు తెలుసు కాబట్టే వ్యూహ సంస్థలు, వ్యూహకర్తలు వారిని తమ బుట్టలో వేసుకుంటున్నారు. వారి బంధం కొనసాగుతూనే ఉంటుంది!

# వన్ నేషన్ వన్ ఎలక్షన్

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ %శీ% పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్ల కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది. జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది.నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

### మోదీ నాయకత్వంలో భారత్ లో
# గణనీయమైన పురోగతి

**ప్రపంచంలో అత్యంత వేగంగా భారత్ అభివృద్ధి**

**డిజిటల్ ఆవిష్కరణలతో అత్యంత పురోగతి**

**సాంకేతికత, మౌలిక సదుపాయాలు,**

**భారత ప్రధానిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12తెలుగు వెలుగు:**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో.. భారతదేశం సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆవిష్కరణలతో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా.. భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.. దీనంతటికీ.. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు కారణమని.. అందుకే భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ పలువురు విదేశీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.. ఇదే విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ .. పలు వేదికలపై మాట్లాడటం ఆసక్తి రేపుతోంది.. ఇటీవల రష్యాలో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం.. దార్శనికతను ప్రశంసించారు.. ఆయన మార్గదర్శకత్వంలో భారతదేశం తీసుకున్న ముఖ్యమైన అభివృద్ధి చర్యలను హైలైట్ చేయడంతోపాటు.. అదంతా మోదీ క్రెడిట్ అంటూ పేర్కొన్నారు.. తాను పిఎం మోదీ తరచూ మాట్లాడుతానని పేర్కొన్న పుతిన్.. 'మేక్ ఇన్ ఇండియా', ఆత్మ నిర్భర్ భారత్ వంటి ప్రధాని కార్యక్రమాల పట్ల ప్రశంసలు కురిపించారు.. దేశ అభివృద్ధికి అతని ముందున్న ఆలోచనా విధానాన్ని అభినందించారు. భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తు వైపు నడిపించడంలో ప్రధాని మోదీ అంకితభావాన్ని నొక్కిచెప్పిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. యాదృచ్ఛికంగా, తను ప్రధానమంత్రి మోడీతో తరచుగా సంప్రదింపులు జరుపుతానని.. మేము అనేక విషయాలపై మాట్లాడుకుంటామని తెలిపారు.. వాస్తవానికి, మేక్ ఇన్ ఇండియా.. ఆయన చొరవ గొప్పది%ొ% అంటూ పేర్కొన్నారు. మోదీ భవిష్యత్తును చూసే వ్యక్తి.. మేము అతనితో ఈ అవకాశాల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుతాము.. అలా ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యం అంటూ పేర్కొన్నారు. ప్రపంచంలో భారతదేశం అద్భుతమైన వృద్ధిని గుర్తిస్తూ.. ప్రధాని మోదీ ఆర్థిక విధానాలను కూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. "భారత్‌ను ఈ అభివృద్ధి వైపు, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించే దిశగా ప్రధాని ఎల్లవేళలా కృషి చేస్తున్నారు.. ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అంటూ పేర్కొన్నారు. "అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శిస్తోంది.. ఇది మిమ్మల్ని అభినందించాల్సిన విషయం" అని పుతిన్ నొక్కిచెప్పారు.. ఆర్థిక విస్తరణ, సాంకేతిక ఆవిష్కరణలను నడపడంలో భారతదేశం సాధించిన విజయాన్ని ఎత్తిచూపారు.భారతదేశం డైనమిక్ గ్రోత్ మరియు హైటెక్ పరిశ్రమలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం కోసం ఎక్కువగా గుర్తింపు పొందుతున్న తరుణంలో రష్యా అధ్యక్షుడి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అదనంగా, పుతిన్ నుంచి ఈ ప్రశంసలు రష్యా - భారతదేశం మధ్య పెరుగుతున్న ద్వైపాక్షిక బలాన్ని కూడా నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా, 2014లో ప్రధాని మోదీ ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారం.. భారత్‌ను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, ఈ చొరవ భారతదేశాన్ని స్వయం-ఆధారిత దేశంగా (ఆత్మనిర్భర్ భారత్) మార్చడంపై దృష్టి సారించింది.. చివరికి దేశం ఎగుమతులను ప్రపంచవ్యాప్తంగా పెంచడంతోపాటు గణనీయమైన వృద్ధిని సాధించింది..

### సోరస్, అదానీ అంశాలపై పార్లమెంట్‌లో
# గందరగోళం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

లోక్‌సభలో గురువారం కూడా గందరగోళం నెలకొన్నది. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్లు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హెూరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తర్వాత.. జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని ప్రభుత్వం తెలిపింది. దీంతో విపక్ష సభ్యులు ఆందోళన ఉధృతం చేశారు. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశీకాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోందని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఒంటి గంట, ఆ తర్వాత రెండు గంటల వరకు సభను వాయిదావేశారు.

### కేసీఆర్ నాయకత్వంలోనే
# బయ్యారం ఉద్యమం

మొదటిపేజీ తరువాయి

ఉన్న బీజేపీ హామీని అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని వెల్లడించారు. ఐరన్ ఓర్ నాణ్యత నేపథ్యంలో ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని బీజేపీ ప్రభుత్వం సాకు చూపిస్తున్నదని విమర్శించారు. ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కావడానికి అవసరమైన మరో 100 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్‌ను ఛత్తీస్‌గఢ్ నుంచి తీసుకువచ్చేందుకు కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వంతో కేసీఆర్ మాట్లాడారని చెప్పారు. బీజేపీకి తెలంగాణ పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి, ప్రేమ ఉన్నా తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాదని పార్లమెంటు సాక్షిగా తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం బాధాకరమన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్కరు కూడా స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఉక్కు పరిశ్రమ కోసం డిమాండ్ చేశారని, ఇప్పుడు మాత్రం మాట్లాడటం లేదని చెప్పారు. బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయించాలన్నారు.

### మంత్రివర్గ విస్తరణపై
# హైమాండ్‌దే నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### ఓటర్లను ఆకర్షించేందుకు ఆప్‌ఆద్మీపార్టీ
# హామీల వర్షం

మొదటిపేజీ తరువాయి

అయితే, కొంతమంది మహిళలు నా వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా రూ.1,000 సరిపోవడం లేదని చెప్పారు. అందుకే వారి అభ్యర్థన మేరకు 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ నెలకు రూ.2,100 ఇస్తాం' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలోకే ఈ మొత్తాన్ని జమ చేయనున్నట్లు వెల్లడించారు.

### రైతుకు బేడీలు వేయడం
# అమానవీయం

మొదటిపేజీ తరువాయి

ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. 'ఇలా చేయడం రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. కొత్త క్రిమినల్ చట్టం బీఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా.. పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమే' అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 'హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలి. గవర్నర్ కూడా ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 'రైతులను వేధిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం జైపూర్‌లో విందులు.. వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి హృదయం ఉంటే గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 'మేము చెప్పిందే నడవాలని అహంకారంతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారు' అని ఆరోపించారు. 'నా మాట వినలేదు అనే ఏకైక కారణంతోనే లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు' ని తెలిపారు. బేషజాలకు పోకుండా గిరిజన రైతులపై అక్రమ కేసులను వెనక్కి తీసుకొని జైలు నుంచి విడిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. 'రేవంత్ రెడ్డి మాత్రం కక్షపూరితంగా రైతులపై కేసులు పెట్టించారు. ఆయన అహంకారం దెబ్బతిన్నదని, ప్రతిష్టకు తీసుకొని అదే రోజు 17 మంది రైతన్నలను అరెస్ట్ చేయించారు' అని గుర్తుచేశారు. అదుపులోకి తీసుకున్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

# కూకట్ పల్లి కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు

**దిక్కుతోచని స్థితిలో కార్యకర్తలు**

**అధిష్టానం జోక్యం చేసుకోవాలి**

**గ్రూపులను పెంచి పోషించే ఇంచార్జిని తొలగించి మరొకరికి అవకాశం ఇవండి ...**

**కష్టపడి పని చేసే వారికి ఇన్చార్జి ఇచ్చి పార్టీని మరింత బలోపేతం చేయండి అధిష్టానానికి కార్యకర్తల విజ్ఞప్తి...**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి గున్నాల అనిల్ రెడ్డి

కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లో నెలకొన్న అంతర్గత విభేదాలతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. నాలుగు గ్రూపులుగా ఏర్పడడంతో కార్యకర్తలు కోట్టుమిట్లాడుతున్నరు. పార్టీలో సమన్వయం కోరవడి పార్టీ శ్రేణులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. అంతర్గత విభేదాలు సద్దుమనగకపోవడంతో గ్రూపులతో కార్యకర్తల పరిస్థితి దయనీయంగా తయారయింది. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారింది. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గా బండి రమేష్ ఉన్నప్పటికీ పార్టీలో విభేదాలు రోజు రోజుకి తారస్థాయికి చేరుతున్నాయని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఈ గ్రూపు తగదాలకి ప్రధానంగా ఇన్చార్జియే కారణమని కార్యకర్తలు నాయకులు విమర్శిస్తున్నారు. స్థానికంగా కొందరు నాయకులను వెంటేసుకొని మిగతా వారి పట్ల కక్ష పూరిత ధోరణి ప్రదర్శిస్తుండడం పట్ల కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఎంతో కాలంగా పార్టీ ప్రతిష్ట కోసం పనిచేస్తున్న నాయకులు తమను పట్టించుకోవడంలేదని కొందరికే ప్రాధాన్యతను ఇస్తున్నారని దీనివల్లనే కూకట్ పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు గ్రూపులుగా ఏర్పడుతున్నాయని కార్యకర్తలు నాయకులు మండిపడుతున్నారు. తమ సేవలను విస్మరిస్తున్న రని తాము ఎవరికి చెప్పుకోవాలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్నచందంగా తయారయింది. కుకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ నియమితులు అయిన తర్వాత ఏమైనా చక్కబడతాయేమో నని ఆశించిన కార్యకర్తలకు భంగపాటు ఎదురయింది. మహేష్ గౌడ్ సైతం కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో నేల కొన్న అంతర్గత విభేదాల పట్ల స్పందించకపోవడం ఆశస్పదంగా ఉందన్నారు. ఇన్చార్జి కే మద్దతు పలుకుతున్నారా కార్యకర్తలు అవసరం లేదా అంటూ వారిస్తున్నారు. అధ్యక్షుడు పట్టించుకోవడంలేదని నాయకులు కార్యకర్తలు విమర్శలు గుప్పిస్తున్నారు. కష్టపడి పని చేసే వారికి సరైన ప్రాధాన్యత లభించడం లేదని తమకు గుర్తింపు లేకుండా పోతుందని కొంతమంది నాయకులకు అంతంత ప్రాధాన్యం ఇస్తున్నారని వాపోతున్నారు. ప్రజాదరణ లేకపోయినా వారిని అధిష్టానం ప్రోత్సహించడం పట్ల కార్యకర్తలు అసంతృప్తి కి గురవుతున్నారు. ఇన్చార్జి అయినటువంటి బండి రమేష్ వారి అనుయాయులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఇలాంటి ఇన్చార్జి వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని నిక్కచ్చిగా పనిచేసే కార్యకర్తలు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకొని కూకట్పల్లి నియోజకవర్గంలో ఏర్పడిన గ్రూపులను ఏకం చేసి ప్రస్తుత ఈ గ్రూపులకు ఊతమిస్తున్న ఇంచార్జిని తొలగించి మరో ఇన్చార్జిని నియమించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కార్యకర్తలు నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకవేళ అతన్ని తొలగించకపోతే కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లిలో భూస్థాపితం కావడం ఖాయమని కార్యకర్తలు బహిరంగంగానే చెప్పకనే చెప్పుతూ విమర్శిస్తున్నారు.

## టీయూడబ్ల్యూజే నూతన కమిటీ బాధ్యులకు అభినందనలు తెలియజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్...

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 12



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కమిటీ బాధ్యులందరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు , బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. టి యు డబ్ల్యు జే (ఐజేయు ) నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల శ్రీనివాస్ , కార్యదర్శిగా ఎన్నికైన కొయ్యడ చంద్రశేఖర్ , కోశాధికారిగా ఎన్నికైన గాజుల వెంకటేష్ , ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంపత్ లకు , నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం రోజున విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సర్వీసు కేసుల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 12

ఆర్టీసీ ఉద్యోగులలో సర్వీస్ నిమిత్తం వివిధ కేసుల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. లేబర్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ చైర్మన్ గా ,ఆర్టీసీ ఎండీ సజ్జనార్ , ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య సభ్యులుగా ఈ త్రిసభ్య కమిటీ పనిచేయనుంది. ఆర్టీసీలో విధుల్లో ఉన్న ఉద్యోగుల్లో గతంలో సర్వీస్ రిమూవల్ కేసులు నమోదైన వాటిపై ఈ కమిటీ పరిశీలించనుంది. ఇప్పటికే ప్రజావాణి లో ఆర్టీసీ కి సంబందించిన సర్వీస్ రిమువల్, తదితర కేసుల విషయమై ఫిర్యాదులను ఈ త్రిసభ్య కమిటీ పిలిచి రివ్యూ చేయనుంది. త్రిసభ్య కమిటీ కేసులో ఉన్న మెరిట్స్ ను బట్టి ఆర్టీసీ యాజమాన్యానికి రికమెండ్ చేయనుంది..



# వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి సబ్-డివిజన్ కార్యాలయం తనిఖీ..

**సబ్-డివిజన్ పరిదిలో గల సస్పెక్ట్, కేడి లపై ప్రత్యేక నిఘా ఉంచాలి.**

**ఎన్.బి.డబ్ల్యూ చేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి..**

**ఇన్వెస్టిగేషన్ నందు మెలకువలను నిరంతరం యస్.హెచ్.ఒ లకు తెలియజేయాలి..**

**జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు తేది: 12.12.2024 నాడు, సంగారెడ్డి డియస్పి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్., గారు డియస్పి కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ చేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ చేయాలని అన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ.., తగు సలహాలు సూచనలు చేశారు. డౌరీ డెత్, ఎస్సి,ఎస్టీ వంటి సున్నిత కేసులను ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు నూతన చట్టాలను అనుసరిస్తూ క్రైమ్ సీన్ వీడియోగ్రఫీ చేయాలని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేస్తూ నిజమైన నేరస్తులకు న్యాయ స్థానం ముందు శిక్ష పడేలా చూడాలని అన్నారు. అదే విధంగా గ్రేవ్ కేసులలో ఇన్స్పెక్టర్లకు తగు సలహాలు, సూచనలు చేస్తూ నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసే విధంగా యస్.హెచ్.ఒ.లకు గైడ్ చేయాలని డియస్పి గారికి సూచించారు.జిల్లా హెడ్ క్వార్టర్ కావడం వలన విఐపిల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ట్రాఫిక్ రెగులేషన్, ఎంఫోర్స్.మెంట్ చేయాలని, వెహికల్ చెకింగ్, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం ద్వారా వివిధ రకాల నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. జిల్లాలో నిషేదిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదం మోపాలన్నారు. జిల్లా సరిహద్దులలో, హైవే లపై హై-రెసల్యూషన్ సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని, సిసి కెమెరాల ప్రాధాన్యతను పట్టణ ప్రజలకు వివరిస్తూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా





విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తూ, మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, భూ సంభందిత చీటింగ్స్ మరియు నూతన చట్టాల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

## సన్ షైన్ గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో ఖేల్ మహోత్సవ్

శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 12 :

శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల పిజేఆర్ స్టేడియంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ లో నిర్వహించిన ఖేల్ మహోత్సవ్ 2024 కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కృష్ణ ప్రసాద్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ,మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, హోప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండా విజయ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్ లతో కలిసి ఒలింపిక్ జ్యోతి ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్ షైన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు క్రీడపోటిల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు కార్పొరేటర్ మెడల్స్ వేసి షిల్డ్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఫిట్నెస్ పై అవగాహన కల్పిస్తూ చేపట్టిన ఖేల్ మహోత్సవ్ లో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు. శేరిలింగంపల్లి లోని ప్రతి స్కూల్స్ ఇలాంటి స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల ను ప్రోత్సహించి ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ ఛైర్మెన్ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ రాధిక, టీచర్స్ చిన్మయి, వాణి, ఉష, చంద్రశేఖర్, సరిత, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి)

**కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా పులుగు లత రెడ్డి నియామకం**

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 12)

పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా లీగల్ ప్రొసీజర్ తో బలమైన ప్రోటోకాల్ సిస్టంతో ఏర్పాటైన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలుగా హుజురాబాద్ కి చెందిన పులుగు లత రెడ్డి ని నియమిస్తూ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్ర కమిటి సభ్యులు విలాసాగరం పృధ్విరాజ్ ఎం.డి హబీబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియామకమైన పులుగు లత రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలుపుతూ తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, కందుగుల మాజీ వార్డ్ మెంబర్ కాట్కూరి నాగరాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## డాక్టర్ శ్రీనివాస్ స్వామిజీని సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**

**ఆధ్యాత్మిక జ్ఞాన మార్గాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలి సి. రవీందర్...**

తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 12

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మయి ఆశ్రమంలో డాక్టర్ శ్రీ శ్రీనివాస్ స్వామిజీ సమాజానికి ఆధ్యాత్మికతతో పాటూ సామాజిక సేవలు అందజేస్తూ హిందు ధర్మ పరిరక్షణ కోసం పాటుపడుతు శ్రీరాముని హితివృత్తాంతం చెబుతూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ధర్మసంస్థాపన కోసం భక్తి మార్గమే సరైందని ప్రగాఢ నమ్మకంతో ప్రజలకు చేరువైన వారి సేవలను గుర్తించి యోగా - సంస్కృతం వారు అయోధ్యలో డాక్టరేట్ పట్టా ఇచ్చి గౌరవించారు.,ఆధ్యాత్మికలో వికారాబాద్ జిల్లా నుంచి డాక్టరేట్ పట్టా పొందిన మొట్టమొదటి స్వామిజీగా రికార్డు సృష్టించిన డాక్టర్ శ్రీ శ్రీనివాస్ స్వామిజీ ఆశ్రమానికి గురువారం చేరుకొని స్వామిజీ కి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు సి. రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అన్నారం సాయిలు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్, జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటయ్య, పర్సాపూర్ లక్ష్మీ,బషీరాబాద్ మండల అధ్యక్షులు సి.మోహన్ ,ఉపాధ్యక్షులు సి.మహేష్ పాల్గొన్నారు.



# మంత్రి కొల్లు రవీంద్రకు ప్రముఖుల పరామర్శ

**మచిలీపట్నం : తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకట రమణ మృతితో మంత్రి రవీంద్రను పరామర్శించేందుకు ప్రముఖులు తరలి వస్తున్నారు. బుధవారం రాత్రి మంత్రి రవీంద్ర సోదరులు వెంకట రమణ గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ తమ ప్రగాఢ సానుభూతిని మంత్రి రవీంద్రకు తెలియజేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కూటమి ముఖ్య నేతలంతా మంత్రి రవీంద్రను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఉపసభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ తదితర ప్రముఖులు మంత్రి రవీంద్రని కలిసి పరామర్శించిన వారిలో ఉన్నారు.



# తెలంగాణలో 10 వేల డ్రైవింగ్ లైసెన్సులు రద్దు!

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమిస్తున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10,113 మంది డ్రైవింగ్ లైసెన్స్ లను 6 నెలల పాటు రద్దు చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. రద్దు చేసిన లైసెన్స్ లలో దాదాపు 70 శాతం డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన మందుబాబులవే అని పేర్కొన్నారు.



# రాగం వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పులి మామిడి రాజు

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణంలోని, 12 వ వార్డుకు సంబంధించిన రాగం పెద్ద అంజయ్య, సునిత దంపతులు నిర్మించిన నూతన గృహప్రవేశం మరియు సత్యనారాయణ స్వామి వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి వారి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారితో పాటు ఇట్టి కార్యక్రమంలో ఆరూర్ అంజన్న, కర్చర్ల హరీష్ కుమార్, తాలెల్మ రాము, శ్రీహరి, సురేష్, బామిని రవి, సుభాష్, మాలె శ్రీను, వేణు, రాకేష్ పంతులు మరియు ఉషాకిరణ్ యూత్ మరియు పి. ఎం. ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్ లో షార్ట్ ఫిలిం షూటింగ్ ను ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరమైన డిసెంబర్ 12**

తిమ్మాపూర్ గ్రామంలో లో కట్ట కింది పొలం కౌలుకిస్తే అనే షార్ట్ ఫిలిం షూటింగ్ ను బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ ప్రారంభించారు. దూలం థియేటర్ యూట్యూబ్ ఛానల్ లో దూలం తిరుపతి గౌడ్ నిర్మాణ సారథ్యంలో డైరెక్టర్ రాము రామ్మోహన్ ఈ షార్ట్ ఫిలింను తెరకెక్కిస్తున్నారు. ఇట్టి లఘు చిత్రం షూటింగ్లో యాక్టర్స్ దూలం తిరుపతి గౌడ్, క్రిటిక శ్రీ కోడి శ్రీనివాస్, పురుషోత్తం, జగదీష్ హరీష్ ,కెమెరామెన్ సంతోష్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.




# నాగల్ గిద్ద పోలీసు అవుట్ పోస్ట్ ను సందర్శించిన





**జిల్లా ఎస్పీ.నారాయణఖేడ్ సబ్-డివిజన్ పోలీసు అధికారులతో రివ్యు మీటింగ్. సంగారెడ్డి జిల్లా శిక్షణలో భాగంగా నారాయణఖేడ్ సబ్-డివిజన్ కు వచ్చిన ట్రైనీ ఎస్ఐలకు తగు సలహాలు, సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రూపేష్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

బుధవారం నాడు నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పోలీసు అవుట్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సందర్శించి, అక్కడ విధులలో ఉన్నటువంటి సిబ్బందికి ఉండవలసిన కనీస వసతులను చెక్ చేశారు. అదేవిధంగా నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ నందు సిబ్బంది నివాసం ఉండటానికి ఏర్పాటు చేసిన బ్యారక్స్ ను ఆయన తనిఖీ చేశారు. సిబ్బందికి కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత యస్.హెచ్.ఒ లదే అన్నారు. సిబ్బంది ఎవ్వరూ కూడా దూర ప్రాంతాల నుండి ప్రయాణాలు చేయకూడదని, తమకు కేటాయించిన పోస్టింగ్ హెడ్ క్వార్టర్ నందు 24ి7 అందుబాటులో ఉండాలని సూచించారు. అవుట్ పోస్ట్ నందు విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, వచ్చి, పోయో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి, గుట్కా, సిగరెట్లు మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేదని అన్నారు. అనంతరం నారాయణ్ ఖేడ్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదిన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ నందు సబ్-డివిజన్ నుండి వీలైనన్ని ఎక్కువ కేసులను రాజీ కుదిరచేలా చూడాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. అనంతరం శిక్షణలో భాగంగా నారాయణఖేడ్ సబ్-డివిజన్ కు వచ్చిన ట్రైనీ ఎస్ఐలతో మాట్లాడుతూ.. బేసిక్ ట్రైనింగ్ లో ప్రతి విషయాన్ని ప్రాక్టికలగా దగ్గరి నుండి చూసి నేర్చుకోవడానికి వీలుంటుందని, ఏ కేసులో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, సీనియర్ అధికారుల నుండి ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవచ్చు అన్నారు. ప్రతి ఇంక్వెస్ట్, 100 డయల్ కాల్స్ కు ప్రత్యేకంగా వెళ్లాలని ట్రైనీ ఎస్ఐ లకు సూచనలు చేశారు. ఎలాంటి సందేహాలున్న అనుభవజనులైన సీనియర్ అధికారులను అడిగి తెలుసుకోవాలని, అధికారుల సలహాలు చూచనాలు పాటిస్తూ శిక్షణను సమర్ధవంతంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎవరైన మాదక ద్రవ్యాలు తీసుకుంటునా, గంజాయి సాగు చేసినా, అక్రమ రవాణా చేసినట్లు గుర్తించినయడల %ూ-చీూదీ% (సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాల్సిస్ బ్రాంచ్) నెంబర్ 8712656777 కు కాల్ చేసి గాని వాట్స్ ఆప్ ద్వారా గాని సమాచారం అందించవలసిందిగా సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సబ్-డివిజన్ ఎస్.ఐ.లు ట్రైనీ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా టీయూడబ్ల్యూజే “ఐజేయూ”అధ్యక్షుడిగా గాండ్ల శ్రీనివాస్.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 12**

కరీంనగర్ జిల్లా టీయుడబ్ల్యూజే “ఐజేయూ” అధ్యక్షుడిగా గాండ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గాండ్ల శ్రీనివాస్,జిల్లా అధ్యక్షునిగా ఎన్నికవ్వడంతో సీనియర్ పాత్రికేయులతో సహా సంఘం సభ్యులందరు అభినందనలు తెలియజేశారు. హెూరాహెూరీగా సాగిన పోరులో గెలుపును కైవశం చేసుకున్న శ్రీనివాస్ పాత్రికేయులకు అన్నివేళలా సహకరిస్తానని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడతానని అన్నారు ఈ సందర్భంగా వారి గెలుపుకు సహకరించిన పాత్రికేయులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు..



# తలకంటి వారి రిసెప్షన్ లో పాల్గొన్న

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 12 తెలుగు వెలుగు న్యూస్**

దవాజిపల్లి తలకంటి.సుభద్ర చంద్రశేఖర్ రెడ్డి గార్ల కుమారుడు శ్రావణ్ కుమార్ రెడ్డి వివాహం హారికతో వారి రిసెప్షన్ లక్ష్మి కృష్ణ గార్డెన్ నందు ఈ రిసెప్షన్ కు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు నిరంజన్ రెడ్డి తో పాటు రవిప్రకాష్ రెడ్డి,నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.



# మాడల్ స్కూల్ టీచర్ల ఆందోళనబాట..

## కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఉద్యోగులు, సిబ్బంది ఒక్కొక్కరుగా ఆందోళనలకు దిగుతున్నారు.

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఇప్పటికే ఆశావర్కర్లు ఆందోళబాట పట్టగా, సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉన్నారు. మోడల్ స్కూల్ టీచర్లు కూడా ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (పీఎంటీఏ) ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. ప్రభుత్వం దిగివచ్చే వరకు ఆందోళన కొనసాగుతుందని పీఎంటీఏ టీఎస్ అధ్యక్షుడు జగదీశ్, ప్రధాన కార్యదర్శి పోచయ్య స్పష్టంచేశారు.సమస్యలను 15 రోజుల్లోగా పరిష్కరించాలని ప్రభుత్వానికి నోటీసు ఇచ్చినా స్పందన లేదని మండిపడ్డారు. మోడల్ స్కూళ్లను పాఠశాల విద్య డైరెక్టరేట్లో విలీనం, టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాల చెల్లింపు, ఒకే నోటిఫికేషన్ ద్వారా వేర్వేరు సమయాల్లో రిక్రూట్ అయిన వారికి నోషనల్ సర్వీసు, హెల్త్కార్డుల మంజూరు, కారుణ్య నియామకాలు, పదోన్నతులు, సీపీఎస్ డెత్ గ్రాట్యు టీ, ఫ్యామిలీ పింఛన్, పెండింగ్ బకాయిల చెల్లింపుపై సర్కారు స్పందించాలని డిమాండ్ చేశారు. 12 నుంచి దశల వారీగా నిరసనలు నిర్వహించి, జనవరి 4న ఇందిరాపార్క్లో మహాధర్నా చేపడుతామని వెల్లడించారు.



# సిపిఎం రాష్ట్ర 4,మహాసభలను జయప్రదం చేయండి

## మహాసభల గోడ పత్రిక విడుదల

## సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సిపిఎం జాతీయ గుర్తింపు కలిగి నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ, ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి %ఖ%. ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు మహాసభల జయప్రదం చేయాలని గోడ పత్రికను సదాశివపేట సిపిఎం ఆఫీస్ లో విడుదల చేయడం జరిగిందిఈ సందర్భంగా %జ% ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అంతరిస్తున్న నయా ఉదారాబాద్ ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని దివాళించాయి అన్నారు. దేశంలో పేద ప్రజలకు విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మారింది. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయి ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అంబానీ ఆధారిలాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తుంది. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతుంది కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ పరిశ్రమ రక్షణ కోసం సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు సదాశివపేట ప్రాంతంలో ఇళ్ల స్థలాల కోసం కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఎం అన్నారు. సింగూరు జలాలు ఈ మండలానికి సాగుకు త్రాగుకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించింది సిపిఎం. ప్రజల తరపున నిలబడి పోరాడుతున్న సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని అన్నారు ఈ మాసభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సదాశివపేట సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు టి అనిల్ భూషణం ఏ సబ్ ఎండి ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు




# బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలియజేసిన

## తీగల గుట్టపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు..

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 12 )**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు , స్థానిక కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. తీగల గుట్టపల్లి లోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎన్నో సంవత్సరాల నుండి బోర్ వాటర్ లేక పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతుండడంతో స్థానిక కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఇటీవల కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై వెంటనే స్పందించినా మంత్రి బండి సంజయ్ అధికారులతో మాట్లాడి బోర్ మంజూరు చేయించారు.



# రేకుల షెడ్డు నిర్మాణానికి వి ఎన్ ఆర్ లక్ష విరాళం

- హుజురాబాద్ గ్రంథాలయంలో స్టడీ మెటీరియల్ పంపిణీ
- పట్టభద్రులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 12**



హుజురాబాద్ గ్రంథాలయంలో అదనపు గది రేకులషెడ్డు నిర్మాణానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి 1లక్ష విరాళం అందజేసి నిర్మాణం పూర్తి కావడం తో నేడు ప్రారంభించారు.. గురువారం హుజురాబాద్ పట్టణ కేంద్రం లోని గ్రంథాలయాన్ని సందర్శించి.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ అందజేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మార్నింగ్ వాక్ ప్రచారానికి వచ్చినప్పుడు గ్రంథాలయ నిర్మాణానికి రేకుల షెడ్డు విషయం తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి లక్ష రూపాయలతో నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.. గ్రంథాలయాల బలోపేతానికి వంతు కృషి చేస్తానని వెల్లడించారు...గతంలో గెలిసిన ఎమ్మెల్సీలు పట్టభద్రుల సమస్యలను పట్టించుకోలేదని.. ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్ర సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని.. ధ్యేయంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు..ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రావడంతో.. చాలా చోట్ల తన సొంత నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించినట్టు వెల్లడించారు...నిజామాబాద్ గ్రంథాలయంలో తన సొంత నిధులతో మధ్యాహ్న భోజనం, గ్రంథాలయంలో చేర్ పాడ్స్, షింటేక్ వాటర్ ట్యాంకు ను అందజేసినట్లు వెల్లడించారు... నిరుద్యోగ నిర్మూలకు తన కృషి చేస్తానని.. ప్రజాసేవ చేసేందుకే తను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు...వెల్లడించారు...పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ పట్టభద్రులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను ఆయన అందజేశారు... రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు... ఈ కార్యక్రమంలో కనక లక్ష్మి తిప్పారపు సంపత్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , గవ్వ వంశీధర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మనోజ్ వివాహ వేడుకల్లో ప్రెస్ క్లబ్ నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి గరీంనగర్ డిసెంబర్ 12**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన మురహరి కవిత-నిరంజన్ ల ద్వితీయ కుమారుడు మురహరి మనోజ్-మానస ల వివాహ వేడుకలు మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ నాయకులు హాజరై, నూతన వధూవరులకు అక్షింతలు వేసి..ఆశీర్వదించారు. మూడుముళ్ళ బంధంతో ఏకమైన ఈ జంట నిండు నూరేళ్లు పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నిమ్మల భద్రయ్య, వేముల కిరణ్ గౌడ్, తంగళ్ళపల్లి హరీష్, సురేష్, ఉమ్మగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ నుండి మహా కుంభమేళా పుణ్యక్షేత్ర యాత్రకు భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్

**తెలుగు వెలుగు ప్రతినిధిడిసెంబర్ 12**

మహబూబాబాద్ నుండి మహా కుంభమేళా పుణ్యక్షేత్ర యాత్రకు భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ బయలుదేరుతుంది. జనవరి 19 నుండి జనవరి 26 వరకు ఏడు రాత్రులు 8 పగలు ఈ యాత్ర ఉంటుంది ప్రారంభ ధర ఏ22635/- వేల రూపాయలు . ఈ ప్రయాణంలో భోజన, వసతి, రవాణా సౌకర్యాలు ఉంటాయి. ప్రయాగ్రాజ్ లో జరిగే త్రివేణి సంగమ స్నానాలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని ఐఆర్సిటిసి టూరిజం ఎగ్జిక్యూటివ్ పవన్ సింగర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. అదేవిధంగా మహా కుంభమేళా ను పురస్కరించుకొని ఐఆర్సిటిసి సికింద్రాబాద్ నుండి భువనగిరి జనగాం మీదుగా మహా కుంభ పుణ్యక్షేత్ర యాత్ర జనవరి 19 వ తేదీన ప్రారంభమవుతుంది ఈ ట్రైన్ 12:00 గంటలకు సికింద్రాబాద్ నుండి బయలుదేరి సాయంత్రం 04:00 నిమిషాలకు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ చేరుకుంటుంది ఈ ప్రయాణం ప్రారంభ ధర 22 వేల నుండి ప్రారంభం అవుతుంది ఈ ప్రయాణంలో వారణాసి కాశీ ప్రయాగ్రాజ్ మరియు అయోధ్య దర్శనాలు ఉంటాయి. ఈ యాత్రలో ప్రయాగ్రాజ్ లో నదీ స్నానాలను పురస్కరించుకొని రాత్రి బస ఉంటుంది ఎట్టి సదా అవకాశాన్ని మహబూబాబాద్ జిల్లా వాసులందరూ సద్వినియోగపరచుకోగలరని నరేష్ బాబు ఓర్సు (మార్కెటింగ్ ఇంచార్జ్ )తెలియజేశారు మరింత సమాచారం కొరకు సంప్రదించవలసిన నెంబర్లు 9281030711, లేదా %అతీఖ్షిశీబతీఅం.ఎశీఎ% వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.




## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం అందించిన దాతలు.

**కొడిమ్యాల:డిసెంబర్12(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు తిర్మలాపూర్ వాస్తవ్యులు వోడ్నాల రాజు - లావణ్య,కూతురు పార్థివి,మాతృశ్రీ ఎల్లవ్వ (తండ్రి కీ" శే"మల్లయ్య) ల కుటుంబం ఆలయానికి "శాశ్వత చందా దారులు గా" 25,016/-(ఇరువై అయిదు వేల పదహారు)ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ,భక్తులు,గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



## గంటల వ్యవధిలో పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు బాధితులకు అప్పగింత

**కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్..**

**అభినందించిన అభిషేక్ మొహంతి ఐపీఎస్..**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 12**

ఆటో లో ప్రయాణించి ఒక మహిళ తన హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకొని అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని, బుధవారంనాడు రాత్రి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని, గంటల వ్యవధిలోనే,ఆటోను గుర్తించి ఆభరణాలు బాధితురాలికి గురువారం అప్పగించామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు...వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మన గ్రామానికి చెందిన మామిడిపల్లి హేమశ్రీ (25) తన భర్త గణేష్,తో కలిసి కరీంనగర్ లోని ఒక పెళ్లి వేడుకకు హాజరైంది.తిరిగి జగిత్యాలకు వెళ్లేందుకు ఫంక్షన్ హాలు నుండి బస్ స్టాండ్ కు ఆటోలో ప్రయాణించింది. ఆటో దిగి బస్ స్టాండ్ లోకి వెళ్లిన మహిళ కొద్దిసేపటికి తన బ్యాగును ఆటోలోనే మరిచి దిగిందని, గ్రహించి అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసింది..వెంటనే స్పందించిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తన క్రైమ్ సిబ్బందిని అప్రమత్తం చేసి రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల,ఇతర సాంకేతిక ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు సంబంధిత ఆటో డ్రైవర్ నుండి బ్యాగును, అందులోని 10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు... బంగారు ఆభరణాలను గురువారం కరీంనగర్ అడిషనల్ డీసీపీ (శాంతిభద్రతలు) ఏ లక్ష్మీనారాయణ చేతులమీదుగా బాధితురాలికి అందజేశారు.బంగారు ఆభరణాలు గుర్తించి పట్టుకునేందుకు కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, అతని సిబ్బంది అయిన క్రైమ్ కానిస్టేబుళ్లు కుమార్, సంపత్ లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గురువారం నాడు వారికి రివార్డులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.



## కరీంనగర్ టౌన్ డివిజన్ లో స్పెషల్ డ్రైవ్

**ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరె**

**18 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా, సరైన పత్రాలు లేని 54 వాహనాలు సీజ్.**

**తెలుగు వెలుగు బ్రతికి కరీంనగర్ డిసెంబర్ 12**

కరీంనగర్ టౌన్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో బుధవారం రాత్రి సమయంలో, ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా నగరంలోని పలు చోట్ల ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు.వాహనతనీఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలు , మైనర్ డ్రైవింగ్, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించామన్నారు...తనిఖీల్లో 54 వాహనాలను సీజ్ చేయగా , 18 మంది పై మద్యం తాగి వాహనం నడిపిన వారు పట్టుబడ్డారు.అంతేకాకుండా పోర్టుబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ను ఉపయోగించి అనుమానాస్పద వ్యక్తులను తనికీ చేశారు.నార్కోటిక్,డ్రగ్ సబ్ స్టాన్స్ గుర్తించుటలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీస్ జాగిలం లియో తో పలు వాహనాలు , బస్ స్టాండ్ లోని కార్గో సర్వీస్ లో గల పార్సెల్ లు మొదలగు చోట్ల తనిఖీలు నిర్వహించారు.కార్యక్రమం లో ఏసీపీలు గోపతి నరేందర్ , మాధవి లతో పాటు టౌన్ డివిజన్ లోని వన్ , టూ , త్రి టౌన్ ల ఇన్స్పెక్టర్లైన కోటేశ్వర్ , విజయ్ కుమార్ , జాన్ రెడ్డి లతో పటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## గుమ్మడిదల మండల కేంద్రంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ.

**అయ్యప్ప కృపతో కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలి**

**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిది పటాన్చెరు 2024 డిసెంబర్ 12**

అయ్యప్ప కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కోరారు. మండల కేంద్రం గుమ్మడిదలలో కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు సీజీఆర్ ట్రస్ట్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహా పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వాములు నాగేందర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి కిరణ్ కుమార్ శర్మ మంగయ్య గౌడ్ భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి గురు స్వాములు ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి అయ్యప్ప స్వాములు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న

**-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి డిసెంబర్ 12 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి రాజపేట గ్రామములో తెలుగు.వెంకటయ్య కుమారుడు పవన్ కళ్యాణ్ హారితతో వివాహం పెబ్బేరు వల్లభ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జాణంపేట.సురేష్ రెడ్డి కూతురు ప్రవల్లిక వివాహం యోగానంద రెడ్డి తో అంజనగిరి గ్రామములో మేకల.సుధాకర్ బారతమ్మల కుమారుడు మేకల.వెంకటేష్ తో దీపిక వివాహం ఈ వివాహాలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ కార్యక్రమంలో మాధవ్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,టి.ఎన్.ఎల్లారెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటస్వామి ,మేకల.రవికుమార్ ధర్మేందర్ భాస్కర్,బాలు,రాజు తదితరులు ఉన్నారు.



# శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన

## బండి రమేష్ కాంగ్రెస్ శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజకవర్గం లోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన యాదవుల కుల దైవం శ్రీ చౌడేశ్వరి మాతలి ఆలయాన్ని సందర్శించిన కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్పల్లి యాదవ సంఘం ప్రెసిడెంట్ బత్తుల మల్లేష్ యాదవ్, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్, నాయకులు మహేందర్ యాదవ్, రాజు యాదవ్, నర్సింహా యాదవ్, పాండు యాదవ్, ప్రవీణ్ యాదవ్, దుర్గయ్య యాదవ్, నవీన్ యాదవ్, బాలేష్ యాదవ్ ,శేఖర్ యాదవ్ లు తదితరులు పాల్గొన్నారు.



# చిరునవ్వు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఉన్నంతలోనే పేదలకు సేవ చేయాలనుకోవడం అభినందనీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ ఉద్యోగి చిరంజీవి ఏర్పాటు చేసిన చిరునవ్వు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన తనయుడు పుట్టినరోజు సందర్భంగా గురువారం బాలాజీ నగర్ లో మహిళా శానిటేషన్ సిబ్బంది 40 మందికి చీరలు పంపిణీ చేశారు. అంతకుముందు చిరునవ్వు ఫౌండేషన్ లోగోను రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సాధు ప్రతాపరెడ్డి,తూము సంతోష్, శివ చౌదరి, రమణ, హరి ప్రసాద్, గోపి ,తదితరులు పాల్గొన్నారు.




# కూకట్పల్లిలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న

## బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లికి చెందిన ముత్యం వారి వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జీడిమెట్ల షాపూర్ నగర్ లోని శుభం సెలబ్రేషన్స్ (ఫంక్షన్ హాల్) లో జరిగిన ముత్యం వెంకట్ రెడ్డి కృష్ణకుమారి దంపతుల కూతురు ప్రియాంక రెడ్డి, అల్లుడు నాగ మహేశ్వర రెడ్డిల వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అభినందించి కలకాలం సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.



# ఎల్లమ్మ బండ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నప్రసాద కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా కార్పొరేటర్ హారతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం చండీ గ్రామంలో చాకలి పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది, ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ బాధ్యత కుటుంబానికి ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు,%దీ=ూ% నాయకులు నర్సారెడ్డి, చాకలి మల్లయ్య, చాకలి బిక్షపతి, రాములు, మీయ్యడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి : ఆసిఫాబాద్ జర్నలిస్ట్స్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 12**

ఆసిఫాబాద్: మీడియా పై దాడికి పాల్పడిన మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి అని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయంలో కాగజ్ నగర్ మీడియా ప్రతినిధులు మోహనబాబు పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే కు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు. కుటుంబ తగాదాల తో పోలీస్ లకు పిర్యాదు చేసుకొని ఘర్షణ సృష్టించుకున్న సినీ నటుడు మంచు మోహన్ బాబు వార్త కవరేజ్ కి వచ్చిన జర్నలిస్టు ల పై అమానుషంగా దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల జర్నలిస్టులు నిరసన తెలిపారు. కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో మోహన్ బాబు పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని మరో సారి జర్నలిస్టు ల పై దాడులకు పాల్పడే వారికి గుణపాఠాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

## ...మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్. డిసెంబర్ 12.**

ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందించి ప్రోత్సహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు.గురువారం పట్టణంలోని బాలుర పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు ఉత్సవంలో కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని అన్నారు.ఆటలను ప్రోత్సహించేందుకు గెలుపొందిన క్రీడాకారులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు రూ.15 వేల విలువగల బహుమతులను పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ రమేష్,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మండల విద్యాధికారి రాఘవులు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సి లు మ్యాకల రమేష్,కాటిపెల్లి రామ్ రెడ్డి,కార్యదర్శి కడకుంట్ల నరేష్ కోశాధికారి కట్ల నర్సయ్య,ఉపాధ్యక్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి,క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, బొమ్మకంటి నవీన్,ఎద్దండి దివాకర్,డాక్టర్ ఉదయ్ కుమార్,కొయ్యేడి మహిపాల్,వాసం ప్రసాద్,ఎలిగేటి అనిల్, కొత్తపెల్లి రంజిత్, ఆడెపు రాంప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్,చెరుకు మహేశ్వర్ శర్మ, ఎద్దండి ముత్యపు రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్,పుర్రె రమేష్,రావిన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరా నగర్ శ్రీ కనకదుర్గ దేవి ఆలయం ఆవరణలో

# ఉచిత కంటి దంత వైద్య శిబిరం

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 12**

రెబ్బెన : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలోని శ్రీ కనక దుర్గాదేవి స్వయంభు మహకాళి ఆలయం ఆవరణలో ఈ నెల 14న ఉచిత కంటి, దంతా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ కనకదుర్గ దేవి ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ తెలిపారు. గోలేటి స్పోర్ట్స్ లయన్ క్లబ్ వారి సహకారంతో కంటి వైద్య శిబిరం, కాగజ్ నగర్ కీర్తి డెంటల్ ఆసుపత్రి సహకారంతో దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేస్తామని చెప్పారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగే వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనికోరారు.



# ఉమ్మడి జిల్లాపై చలి పులి పంజా విసురుతుంది

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 12**

తెలంగాణలో మళ్లీ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. గత రెండు రోజుల నుంచి చలి తీవ్రత ఎక్కువగా ఉన్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు ఉమ్మడి జిల్లాలోనే నమోదయ్యాయి. అయితే గత 2 రోజులుగా మళ్లీ చలి పెరిగే అవకాశాం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. రానున్న రోజుల్లో మరింత ఉధృతంగా మారనుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాపై చలి పులి పంజా విసురుతుంది. ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత మళ్ళీ పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో గ్రామాలలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. ఇటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిన్న కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టీ ) లో 7.3 గా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని అత్యల్ప ఉష్ణోగ్రతలు ఉమ్మడి జిల్లాలోనే నమోదవడం గమనర్హం.



# విజయవంతంగా ముగిసిన సీఎం కప్ 2024

## కొడిమ్యాల మండల స్థాయి క్రీడలు

## జిల్లా స్థాయిలో కొడిమ్యాల మండల జట్లు విజయం సాధించాలి.

## ఎంపీడీవో స్వరూప,ఎస్సై సందీప్.

**కొడిమ్యాల:డిసెంబర్12(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం రోజున సీఎం కప్ 2024 కొడిమ్యాల మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీల ముగింపు,బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమానికి సభాధ్యక్షురాలుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఆచి విజయేంద్ర అధ్యక్షత వహించారు.మండల స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎంపీడీవో స్వరూప,ఎస్సై సందీప్, ఎంఈఓ శ్రీనివాస్ లు బహుమతులు,మెడల్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూప,ఎస్సై సందీప్,ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ కొడిమ్యాల మండలంలో విజయం సాధించిన జట్లు జగిత్యాల జిల్లాలో అనంతరం రాష్ట్రస్థాయిలో సీఎం కప్ సాధించాలని వారు పిలుపునిచ్చారు.పోటీలకు బహుమతులను అందించిన ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డిని మండల అధికారులు అభినందించారు.క్రీడల విజయవంతానికి కృషిచేసిన అధికారులకు,ఉపాధ్యాయులకు, ప్రజాప్రతినిధులకు ఎంపీడీవో స్వరూప కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎస్సై సందీప్, ఎంఈఓ ఏ శ్రీనివాస్, జిహెచ్ఎం విజయేంద్ర,ఎస్ జి ఎఫ్ కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య, తపస్ మండల శాఖ అధ్యక్షుడు ఏనుగు ఆదిరెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు హమీదుల్లా, ఖాన్,మన్మధ రెడ్డి,తిరుపతిరెడ్డి, అంజయ్య,కళ్యాణ్,క్రాంతి కుమార్,విమల,విజయలక్ష్మి, రమాదేవి, లక్ష్మిరాజ్,పీడీలు బీరయ్య,శివకృష్ణ,అనుప రెడ్డి, గంగాజల,ప్రదీప్,సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్, తదితరులతో పాటు కొడిమ్యాల గ్రామ కార్యదర్శి,క్రీడాకారులు పాల్గొన్నారు.






# హైడ్రాకు తలనొప్పిగా చెరువుల సర్వే

## ఫిర్యాదులపై స్పందించేందుకు సర్వేలే కీలకం

## హద్దులు తేలకుండా చర్యలు కష్టమంటున్న అధికారులు

## హడావుడి సర్వేలు వద్దంటున్న ఇతర శాఖలు

**సిటీబ్యూరో, డిసెంబర్ 11తెలుగు వెలుగు ప్రతినిధి:**

హైడ్రాకు చెరువుల సర్వే కొత్త తలనొప్పి తెచ్చిపెడుతున్నది. హైదరాబాద్ చుట్టుపక్కల చెరువుల ఆక్రమణలపై హైడ్రా కార్యాలయానికి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటిపై కమిషనర్ రంగనాథ్ దృష్టిపెట్టారు. చెరువుల వద్ద ఎవరెవరు ఆక్రమణలకు పాల్పడ్డారన్న విషయంపై క్షేత్రస్థాయిలో అధికారులతో విచారణ చేపట్టారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుంటూనే హైడ్రా బృందం చెరువుల వద్ద వాటి హద్దులను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడానికి పూనుకున్నది. ఇదే సమయంలో హైడ్రాకు సర్వే సమస్యలు తలనొప్పిగా మారాయి. ఒకవైపు చెరువుల హద్దులను నిర్ణయించే దిశగా హెచ్ఎండీఏ కసరత్తు చేస్తుండగా.. మరోవైపు చెరువుల ఆక్రమణలపై వస్తున్న ఫిర్యాదులను విచారించడానికి సర్వే చేయాల్సి వస్తున్నది.స్థానికంగా ఉన్న ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సిబ్బందితో సర్వే చేయించాలని హైడ్రా ప్రయత్నించినప్పటికీ చాలా చోట్ల వారి నుంచి కొంత వ్యతిరేకతే వ్యక్తమవుతున్నది. ముఖ్యంగా ఫిర్యాదులొచ్చిన చెరువుల వద్ద ఇప్పటికే హెచ్ఎండీఏ సర్వే కొనసాగుతున్నదని, హద్దులు నిర్ణయించకముందే ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోలేమని వారు చెబుతున్నట్లు సమాచారం. ఇటీవల హైడ్రా క్షేత్రస్థాయిలో చెరువుల ఫిర్యాదులపై విచారణకు వెళ్లినప్పుడు ఇదే పరిస్థితి ఎదురైందని తెలిసింది. గ్రామమ్యాప్‌ల ద్వారా చెరువుల హద్దులు నిర్ణయించాలనుకున్నా.. ప్రస్తుతం ఉన్న చెరువు వైశాల్యం, గతంలో మ్యాప్‌లలో చూపిస్తున్న ఏరియాలలో తేడా ఉండడంతో హైడ్రా అధికారులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. చెరువులకు సంబంధించి నోటిఫికేషన్స్ వస్తున్నాయని, వాటి ద్వారా హద్దుల ఎంపిక పూర్తయితే తాము ఏదైనా నిర్ణయం తీసుకోవచ్చని హైడ్రా అధికారి ఒకరు చెప్పారు.

పెద్దఅంబర్‌పేట పరిధిలోని కుంట్లూరు పెద్ద చెరువు వద్ద హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటనలో సర్వేపై చర్చ జరిగింది. ముందురోజు హైడ్రా బృందం ప్రైవేట్ సర్వేయర్‌తో ఎలా సర్వే చేయిస్తారంటూ స్థానికంగా కబ్జాలో ఉన్న వాళ్లు ప్రశ్నించడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పెద్ద చెరువుకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలోనే ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చి హద్దులు నిర్ణయించిన తర్వాత అక్రమ నిర్మాణాల సంగతి చూద్దామని.. అయినప్పటికీ చెరువు మధ్యలో రోడ్డెలా వేస్తారంటూ మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. థర్డ్ పార్టీ వారు వేశారంటూ చెప్పినప్పుడు వారిపై కేసులు పెట్టాలని, ఒకవేళ వారు చెబుతున్న సర్వే నంబర్‌లో హద్దులు తేలిన తరవాత మిగతా ప్రాంతంలో నిర్మాణాలు



చేసుకుంటే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. మంగళవారం సర్వే చేసే క్రమంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కూడా హడావిడిగా సర్వే చేయడం కరెక్ట్ కాదని చెప్పారు.

**హడావుడి సర్వేతో సమస్యలే..**

హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెరువుల హద్దుల నిర్ణయం తర్వాతే హైడ్రా ఫిర్యాదులపై ఒక నిర్ణయం తీసుకునేందుకు అవకాశముంటుందని హైడ్రా అధికారి ఒకరు చెప్పారు. చెరువులకు సంబంధించిన ఫిర్యాదుల్లో ఎక్కువగా హద్దుల ఆక్రమణలే ఉండడంతో వాటిపై హడావిడిగా సర్వే చేస్తే రాబోయే రోజుల్లో తాము ఇబ్బంది పడాల్సి వస్తుందని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చెబుతున్నారని తెలిసింది. ముఖ్యంగా హద్దుల నిర్ణయంలో అందరి భాగస్వామ్యం అవసరమని, ఆ దిశగా సర్వే జరగకపోతే న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అధికారులు భయపడుతున్నారు. ఈ విషయంలో రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది తమ పరిధిలో ఉన్న చెరువులకు సంబంధించిన మ్యాప్స్ ఇచ్చినప్పటికీ.. హైడ్రా అధికారులు మాత్రం తమ ఫిర్యాదులపై తాజాగా క్షేత్రస్థాయిలో సర్వే చేయమంటున్నారని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.ఇది ఎలా సాధ్యపడుతుందని, ఫిర్యాదుల ఆధారంగా సర్వేలు చేయడం కష్టమంటున్నారు. చెరువుల హద్దుల లెక్క తేలితే ఆక్రమణల లెక్క తేలుతుందని, అప్పటివరకు తాము ఎలాంటి సర్వేలు చేసినా అవి అయోమయంగా మారుతాయి తప్ప ఏమాత్రం ప్రయోజనం ఉండదని వారు పేర్కొన్నారు..ఈ విషయంలో తాము గతంలో చేసిన సర్వే కు సంబంధించిన మ్యాప్స్ తీసుకొని చెరువు పొజిషన్‌ను గుర్తించి దానిని బట్టి హైడ్రా అడుగేయాలని వారు సూచిస్తున్నారు. ప్రస్తుతం హైడ్రా తమ వద్దకు వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించడంలో సర్వేలను ఆధారంగా చేసుకుని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. కానీ అప్పటికప్పుడు సర్వేలకు ఇతర శాఖలు మాత్రం ససేమిరా అంటుండడంతో హైడ్రా బృందానికి ఏం చేయాలో పాలుపోవడం లేదు.

# లగచర్ల బాధితులపై అంత కోపమెందుకు..

## సీఎం రేవంత్ రెడ్డిపై దాసోజు శ్రవణ్ ఆగ్రహం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు సంకెళ్లు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లిన ఘటనపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల గిరిజన బాధితులపై ఇంత కోపమెందుకు ముఖ్యమంత్రి గారు అని ఆయన మండిపడ్డారు. మీ వైఖరి పాశవికతకు పరాకాష్ట అని విమర్శించారు.దౌర్జన్యంగా భూములు లాక్కునే ప్రయత్నం చేసింది చాలక, తప్పుడు కేసులు పెట్టి, ఆఖరికి జైళ్లలో వారికి గుండె సంబంధిత ఇబ్బంది ఉంటే రాజ్యాంగ వ్యతిరేకంగా సంకెళు వేసి హింసించడం న్యాయమా అని సీఎం రేవంత్ రెడ్డిని దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. వారికి జైళ్లలో కనీస వైద్యం ఎందుకు ఇవ్వట్లేదు? ఇంకా ఎన్నిరోజులు వారికీ బెయిల్ రాకుండా అడ్డుకుంటారు? అని నిలదీశారు. మా భూములు మాకే అన్న పాపానికి వారిని చంపుతారా అని మండిపడ్డారు. హీర్యా నాయక్ కుటుంబ సభ్యులను చూడనివ్వరా? పరామర్శ కూడా చేయనివ్వరా అని అడిగారు. న్యాయం కోరిన వికారాబాద్ సీనియర్ న్యాయవాది రాంచందర్‌పై దురుసుగా ప్రవర్తించడం కూడా హక్కుల ఉల్లంఘనే అని స్పష్టం చేశారు.గుండె సంబంధిత సమస్యలతో బాధ పడుతున్న హీర్యా నాయక్‌కు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేయించాలని దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘనే అని.. ప్రభుత్వం ఆధిపత్య అహంకారంతో చేస్తున్న నేరం అని విమర్శించారు. ఇదేమి ప్రజా పాలన? ఇదేమి పోలీస్ రాజ్యం అని మండిపడ్డారు.



# ఈనెల 16 నుంచి యాదగిరిగుట్టలో ధనుర్మాస ఉత్సవాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

యాదాద్రి జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈనెల 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వివరించారు.యాదాద్రి,భువనగిరి : యాదాద్రి జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈనెల 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వివరించారు.ప్రతిరోజు ఉదయం 3.30 గంటలకు ఆలయాన్ని తెరిచి, ఉదయం 4 గంటల వరకు సుప్రభాతం, ఉదయం 4 నుంచి 5 వరకు తిరువారాధన, బాలభోగం,ఆరగింపు, ఉదయం 5.45 వరకు తిరుప్పావై సేవాకాలం, తీర్థ ప్రసాదాల గోష్టిని నిర్వహిస్తామన్నారు.ఉదయం 5.45 నుంచి ఉదయం 6.45 నిమిషాల వరకు స్వామివారికి నిజాభిషేకం, ఉదయం 7.15 నిమిషాల వరకు సహస్రనామార్చన, ఉదయం 7.15 నిమిషాల నుంచి సర్వదర్శనాలు ఉంటాయని వివరించారు. ఉత్సవాల్లో భాగంగా రేపు(శుక్రవారం) రాత్రి 7 గంటలకు గోదా కల్యాణం, 14న ఉదయం 11.30 నిమిషాలకు ఓడి బియ్యం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



# హాస్టల్ తనిఖీలపై బండారం బయటపడుతుందని భయమా..?

## ప్రభుత్వంపై సబితా ఇంద్రారెడ్డి ఫైర్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తాండూరు గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రులు సబితారెడ్డి సత్యవతి రాథోడ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై భైఠాయించి నిరసన తెలియజేశారు.హాస్టల్ తనిఖీలు చేస్తే ప్రభుత్వం బండారం బయటపడుతుందని భయమా..? అని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక ప్రభుత్వ వైఫల్యం కనడుతోందని మండిపడ్డారు. జగిత్యాలలో 48 మంది అస్వస్థతకు గురైతే.. ఇక రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో తెలుస్తోందన్నారు. తాండూరులో 15 మంది పిల్లలు అస్వస్థతకు గురైతే తల్లిదండ్రులను హాస్టల్ లోనికి అనుమతించలేదు. విద్యార్థులను ఆస్పత్రికి తీసుకెళ్లకుండా హాస్టల్‌లోనే చికిత్స చేయించడమేంటి..? అని ప్రశ్నించారు.



# చాయ్ తాగినంత టైం కూడా దొరకలేదా..

## సీఎం రేవంత్ రెడ్డిపై జోగు రామన్న ధ్వజం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏడాది పాలన పూర్తయినా సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, ఆశా వర్కర్ల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకున్న పాపాన పోవడంలేదని మాజీ మంత్రి జోగు రామన్న ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జోగు రామన్న మాట్లాడుతూ.. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను చాయ్ తాగినంత సేపట్లో పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి 365 రోజులు దాటినా చాయ్ తాగినంత సమయం ముఖ్యమంత్రికి దొరకలేదా? అని నిలదీశారు.సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు అన్ని జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేస్తున్నారని జోగు రామన్న తెలిపారు. తమ డిమాండ్ల కోసం రోడ్డెకితే ఆశావర్కర్లను పోలీసులతో కొట్టించారని మండిపడ్డారు. ఆదిలాబాద్ జిల్లాలో మూసేసిన సిమెంట్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని, ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్‌కు రైల్వే లైన్ వేయిస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిందని గుర్తుచేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఎప్పుడు తెరిపిస్తారని ప్రశ్నించారు. బూటకపు హామీలెన్నో ఇచ్చి గద్దెనెకిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలు దిశగా ప్రయత్నాలే చేయడం లేదని మండిపడ్డారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సీనియర్ నాయకులు పార్టీని విడిచివెళ్లినప్పటికీ బీఆర్ఎస్ బలం ఏమాత్రం చెక్కు చెదరలేదని జోగు రామన్న స్పష్టంచేశారు. ఆదిలాబాద్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించినట్టుగానే నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా కార్యకర్తల మీటింగ్‌లు త్వరలోనే నిర్వహిస్తామని చెప్పారు. ఆ సమావేశాలకు హాజరు కావాలని కేటీఆర్‌ను ఆహ్వానించామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే జిల్లాలవారీగా కార్యకర్తల మీటింగ్‌లకు తాను హాజరవుతానని హామీ ఇచ్చిన కేటీఆర్‌కు కృతజ్ఞతలు చెప్పారు.



# ఎల్లమ్మబండలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18 కలశాల మహా పడిపూజ కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎల్లమ్మబండలో ఘనంగా జరిగిన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18 కలశాల పడి పూజలో సీనియర్ నాయకులు జిల్లా గణేశ్ నేత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఆటో స్టాండ్ 40 ఫీట్ రోడ్డులో గల వెంకటరమణ గురుస్వామి 18 సంవత్సరాల కలశ పూజలో భాగంగా తన ఇంటి వద్ద పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెంకట రమణ గురుస్వామి ఆహ్వాన మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి 18 కలశాలతో మహా పడిపూజ కార్యక్రమం...

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో జరిగిన 18 కలశాల మహా పడిపూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం లో మన్యశ్రీ అరుణ్ గురు స్వామి కరకమలములచే నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి 18 కళశాల మహా పడిపూజ మహోత్సవంలో కాకర్ల వీరన్న చౌదరి స్వామి ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి సూర్యస్తమాన (సాయంత్రం) పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు స్వామికి వీరన్న చౌదరి స్వామి ఘన స్వాగతం పలికి పూజ అనంతరం సన్మానించారు. కోదాడ భాస్కర్ స్వామి భజనతో ఆ ప్రాంత ప్రజలు అంత స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణలో మునిగిపోయారు.



# ఎన్నాళ్లీ తిప్పలు..?.. సిటీలో సరిపడా బస్సులు లేక ఇబ్బందులు

## గతంలో రోజుకు 11 లక్షల మంది ప్రయాణం

## ఉచిత బస్సు స్కీంతో 21 లక్షలు.. గ్రేటర్‌లో కేవలం 2800 బస్సులే

## బస్సులు పెంచాలంటున్న విద్యార్థులు ప్రజాసంఘాలు స్పందించని ఆర్టీసీ

**సిటీబ్యూరో: తెలుగు వెలుగు ప్రతినిధి**

సరిపడా బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో గ్రేటర్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు సంతకాల సేకరణ చేసి ఆర్టీసీ అధికారులకు అందించారు. మరోవైపు ఉచిత బస్సు స్కీంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగింది.దీంతో ఆర్డీనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లో 20 శాతం రద్దీ పెరిగినట్టు అధికారులు చెబుతున్నారు. రంగారెడ్డి రీజియన్ పరిధిలోని 8 డిపోల పరిధిలో మహిళా ప్రయాణికుల సంఖ్య మిగిలిన డిపోలతో పోలిస్తే అధికంగా ఉంది. ప్రైవేట్ వాహనాల్లో వెళ్లే వారు సైతం ఉచిత ప్రయాణంతో బస్సులపై ఆసక్తి చూపిస్తున్నారు. దిల్‌సుక్‌నగర్, సికింద్రాబాద్, ఈసీఐఎల్, కూకట్‌పల్లి, మియాపూర్, కోఠి, నాంపల్లి, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట బస్టాండ్లు మహిళా ప్రయాణికులతో రద్దీగా ఉంటున్నాయి%ొ

**కనీసం 7వేల బస్సులు..**

గ్రేటర్‌లో ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా కనీసం 7వేల బస్సులు సమకూర్చాల్సిన అవసరం ఉందని రవాణా రంగ నిపుణులు నివేదికలు ఇచ్చారు. కానీ ఇప్పటికీ బస్సుల సంఖ్య గ్రేటర్ జనాభాకు తగ్గట్టు పెంచలేదు. ఆర్టీసీ నష్టాల కారణంగా బస్సుల సంఖ్య పెంచలేకపోతున్నామంటూ అధికారులు చెబుతున్నారు. గ్రేటర్‌లో 2800 బస్సులు రాకపోకలు సాగిస్తుండగా, ఇందులో ప్రస్తుతం 2600 బస్సులు నడుస్తున్నాయి. 30వేల ట్రిప్పులు కొనసాగుతున్నాయి. ఇవి సరిపోవడం లేదు.మహాలక్ష్మి ఉచిత బస్సు స్కీం రాక ముందు గ్రేటర్‌లో రోజుకు 11 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణం చేసేవారని అధికారులు చెబుతున్నారు. ఉచిత ప్రయాణం వచ్చాక ఒక్క రోజుకు 21 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెట్టింపు స్థాయిలో ప్రయాణికుల సంఖ్య పెరగడంతో బస్సులన్నీ రద్దీని తలపిస్తున్నాయి. బస్టాపుల్లో ప్రయాణికులు బస్సు ఎక్కాలంటేనే నిల్చొవడానికి కూడా స్థలం దొరకని దుస్థితి నెలకొంది. బస్సుల సంఖ్య పెంచి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.



# ఆర్‌ఆర్‌ఆర్ సాంకేతిక, ఆర్థిక అనుమతులు ఇప్పించండి..

## కేంద్రమంత్రి గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి (159కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో గురువారం రాత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. 2017లోనే ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగాన్ని 161ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలం క్షేత్రాన్ని హైదరాబాద్‌తో అనుసంధానించే ఎన్.హెచ్-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అటవీ, పర్యావరణ శాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివృద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం పగటి వేళలో మాత్రమే రాకపోకలు సాగించాల్సి వస్తోందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, ఇందుకు 2024-25 బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ రహదారి విస్తరణ పనుల పూర్తయితే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన వారమవుతామని చెప్పారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్‌ను అనుసంధానించే ఎన్‌హెచ్-63 (16) వరంగల్, హన్మకొండ నగరాల మధ్యగా వెళుతోందని.. ఈ రహదారిని నగరం వెలుపల నుంచి నాలుగు చోట్ల కలుపుతూ బైపాస్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పర్వత్ మాల ప్రాజెక్ట్ లో యాదాద్రి దేవాలయం, నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వే లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరి, కృష్ణా నదులపై గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాల్లో.. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న 10 చోట్ల పాంటూన్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని, నల్గొండ జిల్లాల్లో ఎన్.హెచ్-65 పక్కన 67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ట్రాన్స్‌పోర్టు ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. .



# రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్

## ఏపీని నెం.1గా నిలబెడతాం

## స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో ముందుకు

## సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం

## 6 నెలల పాలనపై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు

**అమరావతి,డిసెంబర్ 12తెలుగు వెలుగు:**

ఆరు నెలల ప్రభుత్వ పాలనపై సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో.. ఆరు నెలలు గడిచిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు.. సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్ అనే నినాదంతో.. ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామని వివరించారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో ఏపీని నెం.1గా నిలబెడతామని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ.. రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు.. మా బొమ్మలు కనిపించవు.. పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్ అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ.. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. అందరి సహకారంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తాం' అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. అయితే.. కూటమి ప్రభుత్వ 6 నెలల పాలనపై వైసీపీ ఘాటైన విమర్శలు చేస్తోంది. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. ప్రజలు మోసం చేశారని ఆరోపిస్తోంది. 'ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు చంద్రబాబు తూట్లు పొడిచారు. అన్ని వర్గాలను నమ్మించి అధికారంలోకి వచ్చాక నయవంచనకు పాల్పడ్డారు. మహిళలు, రైతులు, పిల్లలు, నిరుద్యోగులను నిలువునా ముంచారు. డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు' అని వైసీపీ ఆరోపిస్తోంది. 'రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం హామీని నెరవేర్చలేదు. ప్రతి మహిళకి ఏడాదికి రూ.18,000 సాయం.. ఉచిత బస్సు ప్రయాణం లేదు. తల్లికి వందనం, యువతకు నిరుద్యోగ భృతిని అమలు చేయడం లేదు. చంద్రబాబు ఆరు నెలల పాలనలో అన్నీ మోసాలే కనిపిస్తున్నాయి. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు.. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఇస్తాం అని చెప్పారు. 46 లక్షల మంది తల్లుల ఎదురుచూస్తున్నారు' అని వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.'ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామన్నారు. వాటి కోసం 54 లక్షల మంది రైతన్నల ఎదురుచూస్తున్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. ఇప్పటికే రెండు సిలిండర్లు ఎగనామం పెట్టారు. నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి కోసం లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు' అని కూటమి ప్రభుత్వం పాలనపై వైసీపీ ఫైర్ అవుతోంది.



# హాస్టల్ వార్డెన్లకు కాదు.. రేవంత్ రెడ్డికి శిక్ష వేయాలి..

## హరీశ్‌రావు ఆగ్రహం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రేవంత్ రెడ్డి ఏడాది పాలనతో గురుకులాలు, హాస్టళ్ళు అన్ని ఆగమైపోయిన పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో వేలాదిమంది విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 49 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకుందని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రశాంత్ నగర్ ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ హాస్టల్‌ను హరీశ్‌రావు గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వసతీగృహంలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నటువంటి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని విమర్శించారు. కేసీఆర్ 1000 పైగా గురుకులాలు స్థాపించి గురుకులాల గౌరవాన్ని ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో పెట్టారని హరీశ్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ళకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారని అన్నారు కానీ.. ఈ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు జూన్ నుంచి నవంబర్ వరకు ఆరు నెలలుగా మెస్ చార్జీల చెల్లింపులు జరగలేదని పేర్కొన్నారు. దాదాపు 9.50 లక్షల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. హాస్టల్ వార్డెన్లు బంగారం కుదవబెట్టి అప్పులు తెచ్చి విద్యార్థులు ఆకలి తీరుస్తున్నారని తెలిపారు. మెస్ చార్జీలు సకాలంలో చెల్లించకపోతే విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా పెడతారని ప్రశ్నించారు. విద్యార్థులు ఆస్పత్రి పాలైతే ఉపాధ్యాయులను, వార్డెన్లను సస్పెండ్ చేస్తా అంటున్నావ్.. శిక్ష రేవంత్ రెడ్డికి వేయాలని సూచించారు. మెస్ చార్జీలు పెండింగ్‌లో పెట్టింది రేవంత్ రెడ్డి, కాబట్టి శిక్ష ముఖ్యమంత్రికి వేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటివరకు మెస్ చార్జీలు విడుదల చేయలేదని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. రాష్ట్రమంతా ఇదే పరిస్థితి ఉందేమో అని వ్యాఖ్యానించారు. గత సంవత్సరం విద్యార్థులకు ప్లేటు, గ్లాసు, స్పూన్, టవల్స్, స్కూల్ యూనిఫార్మ్ అన్ని సకాలంలో అందాయని.. కానీ ఈ సంవత్సరం ఇవేవీ ఇవ్వలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాజీవ్ గాంధీ పుట్టిన రోజుకు రేవంత్ రెడ్డి ఫుల్ పేజీ పేపర్ యాడ్ ఇస్తున్నారు.. తొమ్మిది రోజుల విజయోత్సవాలు జరుపుకున్నారు.. కానీ ఈ పిల్లలకు బుక్కెడు అన్నం పెట్టే చాతకాదా అని మండిపడ్డారు. విద్యార్థులను అర్ధాకలితో ఉంచినందుకు ఏడాది విజయోత్సవాలు చేసుకుంటున్నావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడపిల్లల హాస్టళ్లలో చలికాలం వేడి నీళ్ల రాక ఇబ్బంది పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఎస్సీ గురుకుల పాఠశాలల్లో అక్టోబర్, నవంబర్ మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయని పేర్కొన్నారు. పార్ట్ టైం ఉద్యోగులకు 8 నెలలుగా జీతాలు ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. 8 నెలల నుంచి జీతాలు చెల్లించకపోతే వారు ఎలా పని చేస్తారు? వాళ్ల కుటుంబాన్ని ఎలా పోషిస్తారని ప్రశ్నించారు. ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ఆరు నెలలుగా కాస్మెటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ఇదీ రేవంత్ రెడ్డి ఏడాది పాలన అని విమర్శించారు. కోతలు ఎక్కువ చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో ఫుడ్ పాయిజన్ వల్ల బాలికలు ఆసుపత్రిలో పాలైతే వారిని పరామర్శించేందుకు వెళ్తుండగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్‌ను ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం సక్రమంగా హాస్టళ్లు నడుపుతున్న మాట నిజమైతే మాజీ మంత్రులు పోతుంటే ఎందుకు అడ్డుకున్నావని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మీ తప్పులు, మీ లోపాలు బయటపడతాయని సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకున్నారని విమర్శించారు. అరెస్టులు కాదు చేయాల్సింది, పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు అని మండిపడ్డారు. సంవత్సర కాలం నుంచి హాస్టల్ భవనాలకు అద్దెలు చెల్లించడం లేదని.. వెంటనే హాస్టల్ రెంట్లను చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు విమర్శించారు. ముఖ్యమంత్రి ఏనాడైనా ఒక ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్‌కు వెళ్లి విద్యార్థుతో భోజనం చేశావా అని ప్రశ్నించారు. ఒకనాడైనా విద్యార్థులను పరామర్శించావా అని నిలదీశారు. అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు వేరు అని అన్నారు. ఫోర్త్ సిటీ కడతా ఆరు లైన్ల రోడ్డు మీ భూముల దాకా వేసుకుంటా.. ఇవి నీ ప్రాధాన్యతలు అని మండిపడ్డారు. కోట్ల రూపాయల డబ్బు ఉత్సవాల పేరుతో వృథా చేశారని తెలిపారు. పిల్లలు భోజనం చేసే అన్నం చూస్తే ఆవేదన కలిగిందని పేర్కొన్నారు. హాస్టల్లో విద్యార్థులకు కేసీఆర్ కడుపునిండా సన్నబియ్యంతో భోజనం పెట్టారని హరీశ్‌రావు గుర్తుచేశారు. మీరు దొడ్డు బియ్యంతో అన్నం పెడుతుంటే ముద్దలాగ అయిన అన్నాన్ని విద్యార్థులు తినలేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి మంత్రులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు అంటే చిన్న చూపు అని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం హాస్టల్ మెస్ బిల్లులన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు ఆరు నెలలుగా బిల్లులు విడుదల చేయలేదని హరీశ్‌రావు అన్నారు. ఆరు నెలలుగా బిల్లులు లేకుండా విద్యార్థులకు భోజనం ఏ విధంగా పెడతారని ప్రశ్నించారు. అటెండర్ అన్నం పెడుతున్నప్పుడు విద్యార్థులు అర్ధాకలితో ఉన్నారని.. మెస్ బిల్లులు విడుదల చేయాలని గుర్తు చేయండని సూచించారు. కనీసం అన్నం తినేటప్పుడు అయినా విద్యార్థులు గుర్తొచ్చి మెస్ బిల్లులు విడుదల చేస్తాడేమో అని వ్యాఖ్యానించారు. పాలన అంటే ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడం, ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం కాదని సూచించారు. పాలన అంటే ఇచ్చిన హామీలను అమలు చేయడం.. ప్రజల మధ్యలో ఉండటం అని తెలిపారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని, అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు కాదు.. విద్యార్థులకు అన్నం పెట్టాలని హితవుపలికారు.



# జమ్మూకశ్మీర్‌పై మంచు వర్షం..

## శ్వేత వర్ణంతో పర్యాటకులను ఆహ్వానిస్తున్న రహదారులు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జమ్ము కశ్మీర్ లో మంచు వర్షం కురుస్తోంది. బారాముల్లా, సోనమార్గ్, బందిపోరసహా అనేక ప్రాంతాల్లో విపరీతంగా మంచు పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపు మేర శ్వేత వర్ణాన్ని సంతరించుకున్నాయి. జమ్ముకశ్మీర్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో నిరంతరంగా మంచు కురుస్తున్నది. రహదారులు, ఇళ్లు, భవనాలు, చెట్లు, వాహనాలు, ఎత్తైన కొండలపై పడుతున్న మంచు దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. స్థానిక ప్రజలు, సందర్శకులు మంచు వర్షాన్ని ఆస్వాదిస్తున్నారు.



# రోడ్డు గాల్లో నుంచి పడ్డదా?

## రోడ్డును తొలగించి, వారిని లోపలేయండి

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశం

**పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 11:తెలుగు వెలుగు ప్రతినిధి**

రోడ్డు గాల్లో నుంచి ఎగిరి పడ్డదా? చెరువును కబ్జా చేస్తూ రోడ్డు ఎలా వేస్తారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మున్సిపల్ అధికారులను నిలదీశారు. రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులోని పెద్ద చెరువును బుధవారం ఆయన పరిశీలించారు. చెరువు ను కబ్జా చేస్తూ పట్టా పొలాలకు 40 ఫీట్ల రోడ్డు వేస్తున్నారని కళ్లెం వెంకట్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో రెండోరోజు బుధవారం హైడ్రా అధికారులు సర్వేను కొనసాగించారు. రోడ్డు నిర్మాణంపై ఫిర్యాదుతో రంగనాథ్ కూడా చెరువును పరిశీలించి, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డిపై గరమయ్యారు. రోడ్డు కోసం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిందని కమిషనర్ వివరించగా, ప్రభుత్వ స్థలాలు, చెరువుల నుంచి రోడ్డు వేసేందుకు ఎలా తీర్మానం చేస్తారని ప్రశ్నించారు. తీర్మానం ఎట్లంటే అట్ల చేయడానికి లేదు కదా? టెండర్లు లేకుం డా, ఎస్టిమేషన్ వేయకుండా రోడ్డు గాల్లో నుంచి పడ్డదా అని నిలదీశారు. చెరువులో నుంచి వేసిన రోడ్డును తీసేయాలని ఆదేశించారు. థర్డ్ పార్టీవారు రోడ్డు వేశారేమోనని పుర కమిషనర్ చెప్పగా.. రోడ్డు వేసిన వారిపై కేసు చేసి, లోపలేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీని కాదని రోడ్డు ఎవరు వేశారని ప్రశ్నించారు. కుంట్లూరు రెవెన్యూ 185 సర్వే నంబర్‌లోని పెద్ద చెరువు ప్రిలిమినరీ నోటిఫికేషన్ పూర్తయిందన్నారు. గతంలో కౌన్సిల్ తీర్మానం చేసిందని మున్సిపల్ అధికారులు చెప్పినా, చెరువు నుంచి రోడ్డు వేయడానికి లేదన్నారు. సర్వే తర్వాత 185 సర్వేనంబర్ బోర్డర్ నుంచి రోడ్డు వేసుకునేందుకు అభ్యంతరం లేదని చెప్పారు. గ్రామ నక్ష ప్రకారం చెరువు ఎంత విస్తీర్ణంలో ఉన్నదో గుర్తించి, హద్దులు ఏర్పాటుచేస్తారని తెలిపారు. కుంట్లూరు పెద్ద చెరువు ప్రిలిమినరీ నోటిఫికేషన్‌లో దాదాపు 65 ఎకరాలు ఉన్నదని, నక్షప్రకారం 95 ఎకరాలు ఉన్నదన్నారు. నక్షప్రకారమే సర్వే చేయాలని సూచించారు. హైడ్రా కమిషనర్ వెంట మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులు ఉన్నారు.



# కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రివిలేజ్ మోషన్.. ఎందుకంటే?

**న్యూఢిల్లీ:తెలుగు వెలుగు ప్రతినిధి**



కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రతిపక్ష ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు తాము అనర్హులమన్న ఆయన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు వ్యతిరేకంగా ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చారు. ప్రతిపక్షాలకు చెందిన సుమారు 60 మంది ఎంపీలు సభా హక్కుల తీర్మానానికి మద్దతు తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులను విమర్శించారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధంఖర్‌పై ప్రతిపక్షాల విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఈ సందర్భంగా 'మీరు కుర్చీని గౌరవించలేకపోతే, ఈ సభలో సభ్యులుగా ఉండే హక్కు మీకు లేదు' అని ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి అన్నారు.కాగా, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ సాగరికా ఘోష్ దీనిపై స్పందించారు. ప్రతిపక్ష ఎంపీలు రాజ్యసభలో ఉండేందుకు అనర్హులన్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై గురువారం ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చారు. ఈ తీర్మానంపై 60 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేసినట్లు ఆమె తెలిపారు.మరోవైపు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభను సజావుగా నడపడానికి కృషి చేయడం లేదని ఎంపీ సాగరికా ఘోష్ విమర్శించారు. దీనికి బదులు ప్రతిపక్షాలను పదేపదే అవమానించడాన్ని ఆయన ఎంచుకున్నారని ఆరోపించారు. 'ప్రతిపక్ష సభ్యులను రిజిజు అవమానించారు. పార్లమెంటు లోపల, బయట వ్యక్తిగత పదాలు ఉపయోగించారు. ఆయన ఉన్నత పదవికి ఇది తగనిది. తన పదవిని ఆయన పూర్తిగా దుర్వినియోగం చేయడమే' అని ఆమె అన్నారు.

# విద్యార్థులపైకి దూసుకెళ్లిన లారీ.. నలుగురు పిల్లలు మృతి

**తిరువనంతపురం:తెలుగు వెలుగు ప్రతినిధి**

రోడ్డుపై వేగంగా వెళ్లిన లారీ అదుపుతప్పింది. విద్యార్థుల మీదకు దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు పిల్లలు మరణించారు. (%హ్బనవత్ం ఖఅశ్రీశ్రీవస%) కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కల్లడికోడ్ సమీపంలోని పానయంపాడు వద్ద గురువారం సాయంత్రం స్కూల్ తర్వాత బస్సు కోసం కొందరు బాలికలు రోడ్డు పక్కన వేచి ఉన్నారు. సిమెంట్ లోడ్‌తో వేగంగా వెళ్లిన లారీ అదుపుతప్పింది. రోడ్డు పక్కన వేచి ఉన్న విద్యార్థులపైకి అది దూసుకెళ్లింది. రోడ్డు దిగువన బోల్తాపడింది. దీంతో ఆ లారీ కింద నలిగి నలుగురు పిల్లలు మరణించారు.కాగా, ఈ ప్రమాదంపై స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. రోడ్డును శాస్త్రీయంగా నిర్మించలేదని, పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కూటతిల్ ఈ సంఘటనపై స్పందించారు. ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



# జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

### బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు

### తెలంగాణ పోలీసులు మరో దారుణం

### ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ

### ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం

### ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక

**హైదరాబాద్,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

తెలంగాణలో లగచర్ల రైతుల పోరాటం తీవ్ర రాజకీయ పరిణామాలకు దారి తీసిన విషయం తెలిసిందే. అయితే అధికారులపై దాడికి పాల్పడ్డారనే ఆరోపణలతో ఆ గ్రామ రైతులను అరెస్ట్ చేసి జైలులో ఉంచిన విషయం తెలిసిందే. వారికి సంబంధించి కేసు విచారణలో ఉంది. అయితే దాడి నెపంతో అమాయక రైతులపై పోలీసులు



క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే లగచర్లలో బీభత్సం సృష్టించిన పోలీసులు తాజాగా మరో దారుణానికి పాల్పడ్డారు. అనారోగ్యానికి గురయిన లగచర్ల రైతును బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం సంచలనంగా మారింది. పోలీసుల చర్య రాజకీయ దుమారం రేపింది. ఆ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ప్రతిపక్షాలు మండిపడుతుండడంతో ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలోని రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటుపై తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో రైతులు



తీవ్రంగా వ్యతిరేకించిన సమయంలో అధికారులను ఘెరావ్ చేశారు. అధికారులపై దాడికి పాల్పడ్డారనే కారణంతో అమాయక రైతులను అరెస్ట్ చేశారు. కొందరు సంగారెడ్డి రెడ్డి జైలులో ఉండగా.. మరికొందరు ఇతర జైళ్లల్లో ఉన్నారు. తాజాగా అరెస్టయిన రైతుల్లో ఇద్దరు అనారోగ్యానికి గురయ్యారు. సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు గుండె నొప్పి వస్తే ఆ సమాచారం బయటకు రాకుండానివ్వకుండా ఆస్పత్రికి తరలించారు. లగచర్ల రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సీఎం ఆరా తీశారని సమాచారం. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని అధికారులను నిలదీసినట్లు తెలుస్తోంది. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్ రావుతోపాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు ఈ సంఘటనను ఖండించారు.

# పొరపాట్లకు తావులేకుండా సర్వే

### ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి

### ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం

### సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం

### కలెక్టర్‌లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్

### మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ

### ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం వేగంగా అడుగులు

### దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధింపు

**హైదరాబాద్,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమాచారం ఇవ్వాలని.. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తూల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు మంత్రి.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.




# మోహన్ బాబు మీడియాకి క్షమాపణలు చెప్పాలి

### మోహన్ బాబు కొడుకు మీడియాను పిలిచాడు

### అందుకే మీడియా ఇంటి లోపలికి వెళ్లింది

### మీ ఇంటి ఇష్యూ మీ ఇంట్లో పెట్టుకుంటే బాగుంటది

### కానీ మీరే ఇంటి ఇష్యూని పబ్లిక్‌లో పెట్టేశారు

### బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యఖ్యలు

**హైదరాబాద్, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

మంచు ఫ్యామిలీ వివాదం గంటకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ వివాదంలోకి రాజకీయ నాయకులు ఎంట్రీ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మంచు ప్యామిలీ ఇష్యూ గురించి కీలక వ్యాఖ్యాలు. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలని సూచించారు. రాజాసింగ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.'మోహన్ బాబు మీడియాకి క్షమాపణలు చెప్పాలి. మోహన్ బాబు కొడుకు మీడియాను పిలిచాడు. అందుకే మీడియా ఇంటి లోపలికి వెళ్లింది. మీ ఇంటి ఇష్యూ మీ ఇంట్లో పెట్టుకుంటే బాగుంటది.. కానీ పబ్లిక్‌లో పెట్టేశారు. మోహన్ బాబుకి నా సజెషన్.. ఈ ఇష్యూని ఇలానే వదిలేస్తే చాలా పెద్దది అవుతుంది. మీరు మీడియాకి క్షమాపణలు చెప్పాలి.. గాయాలైన రిపోర్టర్‌ను వెళ్లి కలవండి' అని బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సూచించారు. మోహన్ బాబు దాడిలో గాయపడ్డ జర్నలిస్ట్ రంజిత్‌కు యశోద ఆస్పత్రిలో సర్జరీ జరిగింది. జైగోమాటిక్ బోన్‌ను వైద్యుల బృందం సరిచేసింది. కంటికి, చెవికి మధ్య మూడు లెవెల్స్‌లో ఫ్రాక్చర్లు అయ్యాయి. జైగోమాటిక్ ఎముక మూడు చోట్ల విరిగింది. ఫ్రాక్చర్లు అయిన చోట సర్జరీ చేసి.. స్టీల్ ప్లేట్ అమర్చారు యశోద ఆస్పత్రి వైద్యులు. రంజిత్‌ను అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు చెబుతున్నారు. అటు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన మోహన్ బాబు.. డిశ్చార్జ్ అయ్యారు. రెండు రోజుల పాటు ఆస్పత్రిలో ఉన్న మోహన్‌బాబుకు.. వైద్యులు చికిత్స



అందించారు. అటు మోహన్ బాబుపై పహాడీ షరీఫ్ పోలీసులు అటెంప్ట్ కేసు నమోదు చేశారు. ఓ టీవీ ఛానెల్ ప్రతినిధిపై దాడి ఘటనలో మోహన్ బాబుపై మొదట బీఎన్ఎస్ 118(1) సెక్షన్ కింద కేసు పోలీసులు నమోదు చేశారు. ఈ కేసుపై లీగల్ ఒపీనియన్ తీసుకున్న తెలంగాణ పోలీసులు.. 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో కాస్త ఊరట లభించింది. పోలీసుల ఎదుట విచారణ నుంచి మినహాయింపు ఇస్తూ.. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మంచు కుటుంబ వ్యవహారం, మీడియాపై మోహన్ బాబు దాడి ఘటనపై విచారణకు హాజరుకావాలని రాచకొండ సీపీ నోటీసులు జారీ చేశారు. మీడియాపై దాడికి సంబంధించి మోహన్ బాబుపై కేసు కూడా నమోదైంది. అయితే.. పోలీసుల నోటీసులపై మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. మంచు ఫ్యామిలీ వివాదం నడుస్తున్న నేపథ్యంలో.. సోషల్ మీడియాలో మంచు లక్ష్మి మరో పోస్ట్ చేశారు. ప్రపంచంలో ఏదీ మీది కానప్పుడు.. ఏం కోల్పోతారని భయపడుతున్నారంటూ ట్వీట్ చేశారు. మోహన్ బాబుపై కేసు నేపథ్యంలో మంచు లక్ష్మి పోస్టు చర్చనీయాంశంగా మారింది. ఆమె ఎవరిని ఉద్దేశించి ఈ పోస్టు చేశారనే చర్చ జరుగుతోంది.

# ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు..

### ప్రభుత్వానికి భారీగా సమకూరిన ఆదాయం

**అమరావతి,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

కొత్తగా మద్యం విధానం అమల్లోకి రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులు పండుగ చేసుకుంటున్నారు. కొత్త విధానం అమల్లోకి వచ్చిన రోజే వైన్స్, బార్లకు బారులు తీరారు. ఫలితంగా మూడు నెలల్లోనే రికార్డు స్థాయిలోనే భారీగా విక్రయాలు జరిగాయి. మందుబాబులకు మందు.. ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల్లో తీవ్రంగా ప్రభావితం చేసిన మద్యం విధానం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారిపోయింది. బ్రాండెడ్ మద్యం.. అన్ని రకాల బ్రాండ్ మద్యం అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. కొత్త మద్యం విధానం అమల్లోకి రావడంతో భారీగా అమ్మకాలు జరిగాయి. ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో అక్టోబర్ 16వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో 3,300 దుకాణాల్లో విక్రయాలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 16 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రూ.4,677 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చాక 61.63 లక్షల కేసుల మద్యం తాగేశారు. 19.33 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగాయి. మద్యం విక్రయాలు భారీగా జరగడంతో మందుబాబులు పండుగ చేసుకోగా.. ప్రభుత్వానికి భారీగా మద్యం నుంచి ఆదాయం లభించింది. కొత్త సంవత్సరం.. సంక్రాంతి పండుగకు ఊహించని రీతిలో మద్యం విక్రయాలు ఉంటాయని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది.



# ఖమ్మంలో వృద్ధ దంపతుల హత్య మిస్టరీని చేధించిన పోలీసులు

**ఖమ్మం,డిసెంబర్ 12తెలుగు వెలుగు:**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జరిగిన వృద్ధ జంట హత్య మిస్టరీని పోలీసులు చేధించారు. ఓ నిందితుడి ఫోన్‌కాల్ ఆధారంగా పక్షం రోజుల వ్యవధిలోనే పోలీసులు ఈకేసులో పురోగతి సాధించారు. వృద్ధ దంపతులను బంగారం, డబ్బు కోసమే హత్య చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. జగ్గయ్యపేటకు చెందిన నేర ప్రవృత్తి కలిగిన ఓ నిందితుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కొత్త కొత్తూరులో 15 రోజుల కిందట వృద్ధ దంపతులు యర్ర వెంకటరమణ, కృష్ణకుమారి తమ సొంతింట్లో దారుణహత్యకు గురయ్యారు. హత్యకు సంబంధించి ఆనవాళ్లు లభించకుండా నిందితులు పక్కా పథకం ప్రకారం వ్యవహరించటంతో పోలీసులకు ఈ కేసు సవాల్‌గా మారింది. మూడు నెలల క్రితం వృద్ధ దంపతులు అనారోగ్యం బారిన పడి ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆ సమయంలో వారిని దొంగల ముఠా సభ్యులు పరిచయం చేసుకున్నారు. ఫోన్ నంబర్ తీసుకున్నారు. కొత్త కొత్తూరులోని ఆ దంపతుల భవన సముదాయంలో అద్దెకు ఇళ్లు ఉన్నాయని తెలుసుకుని ఇద్దరు మహిళలు తరచూ అక్కడికి వెళ్లేవారు. మహిళలకు దంపతులు పలుమార్లు తమ ఇంట్లోనే భోజనం పెట్టడంతో వీరంతా కలిసిపోయారు. అతి త్వరలోనే ఇంట్లో అద్దెకు దిగుతామని వృద్ధులను నమ్మించారు. ఇందులో భాగంగానే నవంబర్ 27న రాత్రి నలుగురు వచ్చి దంపతులను మట్టుబెట్టారు. ఈ కేసును ఛేదించేందుకు సీపీ సునీల్‌దత్ ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కాల్ డేటా, సీసీ కెమెరాల పరిశీలనకు ప్రత్యేక బృందాలను నియమించారు. సుమారు పది రోజుల పాటు ఎలాంటి ఆధారాలు లభించలేదు. నలుగురిలో ఓ నిందితుడు చివరగా వెంకట రమణకు ఫోన్ చేసిన నంబర్ ఆధారంగా కేసు దర్యాప్తును పోలీసులు ప్రారంభించారు. నిందితుడు తన ఫోన్‌తో పాటు మిగిలిన ముగ్గురి ఫోన్లను ఒక్కొక్కటి ఒక్కోచోట పడేయటంతో కాల్ డేటా, జీపీఆర్ఎస్‌తో మరికొన్ని ఆధారాలు సేకరించారు. మూడు ఫోన్లలో ఓ ఫోన్ నంబర్ జగ్గయ్యపేట వాసి పేరిట నమోదవటంతో పూర్తి వివరాలు రాబట్టారు. పోలీసు శాఖలో అతడిపై కేసుల వివరాలు సేకరించారు. సదరు వ్యక్తిపై 2012లో హత్య కేసు నమోదైందని తెలుసుకోవటంతో తమదైన శైలిలో దర్యాప్తు సాగించారు. ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.



# ప్రకటనలు కాదు కావల్సింది.. పథకాలు

### ఎక్స్‌వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా

**హైదరాబాద్, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతో కాలం గడుపుతుందని, కావల్సింది ప్రకటనలు కాదని పథకాలని అవి గుర్తుపెట్టుకుంటే మంచిదని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. కోతలు, కూతలు కాదు చేతలు కావాలంటూ చురకలంటించారు. అధికారంలోకి వస్తే ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని ఊదరగొటారన్నారు. కానీ ఏడాదిగా ప్రకటనలతోనే కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. అర్హుల కోసం, అమలు కోసం మంత్రివర్గ ఉపసంఘం అని సభలు, సమావేశాలు పెట్టారని, ఏడాదిగా రైతుబంధు మీద కొండను తవ్వి ఎలుకను పట్టలేదు.. మంత్రివర్గ ఉప సంఘం నివేదిక ఊసేలేదు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం అబద్ధాలు చెప్పారని, అధికారం దక్కిన తర్వాత పథకాల ఎగవేతకు కుంటిసాకులు వెతుకుతున్నారని విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసంతో మీసం మెలేసిన రైతన్నలను.. ఏడాది కాంగ్రెస్ పాలనలోనే అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా కల్లు తెరవాలని సూచించారు. వర్షం కురుస్తుందో లేదో, సాగునీరు, కరెంట్, పెట్టిన పెట్టుబడికి తగిన దిగుబడి వస్తుందో.. లేదో? అని తెలియకున్నా భూమిని నమ్మి సేద్యం చేసి ప్రపంచానికి బువ్వను అందించే రైతన్నలకు భరోసా ఇవ్వాలన్నారు. అమ్మల విషయంలో, అన్నదాతల విషయంలో వివక్ష చూపొద్దన్నారు. పథకాల అమలు ఎగవేతకు కారణాలు వెతకొద్దన్నారు.

# కోర్టుకు హాజరు కాలేకపోతున్నా మరో తేదీ ఇవ్వండి

### నాగార్జున 'పరువు నష్టం కేసు'లో కోర్టుకు తెలిపిన కొండా సురేఖ

**హైదరాబాద్, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో తాను కోర్టుకు హాజరుకాలేకపోతున్నానని, మరో తేదీ ఇవ్వాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ కోర్టును కోరారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను వాయిదా వేసింది. తనపై చేసిన వ్యాఖ్యలకు గాను నాగార్జున మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో మంత్రికి ఇదివరకే కోర్టు సమన్లు జారీ చేసింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది.అయితే మంత్రిగా వివిధ కార్యక్రమాల కారణంగా సురేఖ విచారణకు హాజరు కాలేకపోతున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరో తేదీ ఇస్తే హాజరవుతారని కోర్టుకు తెలిపారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.



# వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు నిరసన సెగ

**హైదరాబాద్, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు మరోసారి నిరసన సెగ తగిలింది. తాండూర్ లోని గిరిజన బాలికల వసతి గృహంలో బాలికలకు వైద్య చికిత్స పరిశీలనకు జిల్లా కలెక్టర్ వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతరేకంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. అనారోగ్యానికి గురైన బాలికలకు ఆసుపత్రిలో చికిత్స అందించాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. మూడు రోజుల క్రితం వసతిగృహంలో 16 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు.



# తిరుపతిలో భారీ వర్షం

## జాగ్రత్తగా ఉండాలని ప్రయాణికులకు అధికారుల సూచన

**తిరుమల, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

తిరుపతిలో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షం కురవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రత కూడా పెరిగింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు హితవు చెప్పారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాప వినాశనం, శ్రీవారి పదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. గో గర్భం, పాప వినాశం పూర్తిగా నిండిపోయి బయటకు నీరు ఔట్ ఫ్లో అవుతున్నది. భారీగా కురిసిన వర్షం వల్ల తిరుపతి వీధులు జలమయం అయ్యాయి. గొల్లవానిగుంట, లక్ష్మీపురం కూడలి తదితర లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ప్రవహిస్తున్నది. వెస్ట్ చర్చి చౌరస్తాలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతం వర్షపు నీటితో నిండిపోవడంతో అధికారులు వాహనాలను దారి మళ్లించారు.



# 175 నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటు

## యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయం : నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం జరిగింది. ఇందులో భాగంగా పరిశ్రమల శాఖపై ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారన్నది ముఖ్యమని వ్యాఖ్యానించారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాల్సి ఉందని వెల్లడించారు. భూసేకరణ సమయంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని సీఎం ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ, రామాయపట్నం వద్ద బీపీసీఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని పేర్కొన్నారు. అమరావతి తరహాలోనే రైతులను పరిశ్రమలకు భూములిచ్చే అంశంలో భాగస్వాములను చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ రంగాల్లో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈలను ఎన్యుమరేషన్ చేయించే పని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి మరో పరిశ్రమకు ముడి సరుకు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేష్ అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలోనూ చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ప్రతీ పెట్టుబడి విషయంలోనూ కలెక్టర్లు జాగ్రత్తగా డీల్ చేయాలన్నారు. ఆర్సెలార్ మిట్టల్‌కు ఎన్ఎండీసీ ముడి ఇనుము ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని.. పైప్ లైన్ ద్వారా ముడి ఇనుము ఖనిజం వచ్చేలా చేయాలని కోరుతున్నారని లోకేష్ తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం ఉక్కుమంత్రికి, ఎన్ఎండీసీకి స్వయంగా నేనే ఫోన్ చేసి ఫాలోఅప్ చేస్తున్నాని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. కలెక్టర్లు కూడా పెట్టుబడుల విషయంలో ఇదే తరహాలో సీరియస్‌గా ఫాలోఅప్ చేయాలని సూచించారు. "నేను మంత్రిని, కలెక్టర్‌ను అంతా నా దగ్గరకే రావాలన్న ఆలోచన వదిలేయాలి" అని సీఎం సూచించారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన ఇబ్బందుల కారణంగా ఏపీకి మళ్లీ రాబోమని వెళ్లిపోయారని దాన్ని సరిదిద్దేందుకు నానా తంటాలు పడుతున్నామని సీఎం వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు ఆలస్యమైతే వారికి వయబిలిటీ విషయంలో ఇబ్బందులు వస్తాయని ఆ కారణంగా ఇతర రాష్ట్రాలవైపు వారు చూసే అవకాశం ఉందన్నారు. అందుకే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై పదేపదే చెబుతున్నట్టు వెల్లడించారు. పర్యాటకం కూడా ఉపాధి కల్పనలో కీలకమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# వైసీపీ మరో దెబ్బ

## పార్టీని వీడిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్

**అమరావతి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. ఆ క్రమంలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్, పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త విజయసాయిరెడ్డికి పంపానన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని వైఎస్ జగన్‌కు అవంతి శ్రీనివాస్ సూచించారు. ఐదేండ్లు పాలించాలని కూటమికి రాష్ట్ర ప్రజలు తీర్పు చెబితే కనీసం ఐదు నెలలు కూడా టైం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గత ఐదేండ్లు పార్టీ కార్యకర్తలు నలిగిపోయారన్నారు. తాడేపల్లిలో కూర్చుని ఆయన (జగన్) ఆదేశాలిస్తే.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు.



# జర్నలిస్ట్‌ను నేను కొట్టడం తప్పే

## మీడియాపై దాడి చేయాలని నేను అనుకోలేదు

## ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది

## మీడియా ముసుగులో నాపై దాడికి అవకాశం ఉందని ఆలోచించా

## జర్నలిస్ట్‌కి తగిలిన దెబ్బకు నేను చాలా బాధపడుతున్నా

## ఆ మీడియా ప్రతినిధి నా తమ్ముడు లాంటివాడు

## అతని ఫ్యామిలీ గురించి నేను ఆలోచిస్తున్నా

## కానీ.. నా ఫ్యామిలీ గురించి ఆలోచించేది ఎవరు?

## నేను కేవలం సినిమాల్లో మాత్రమే నటిస్తా

## జ జీవితంలో నటించను.. ఆ అవసరం కూడా నాకు లేదు

## మరో ఆడియో వదిలిన మోహన్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 12**

**తెలుగు వెలుగు:**

జల్‌పల్లిలోని తన నివాసంలోకి మంచు మనోజ్ వెంట చొరబడిన జర్నలిస్ట్‌పై దాడి చేయడం తప్పేనని సీనియర్ నటుడు మోహన్ బాబు అంగీకరించారు. మంచు ఫ్యామిలీలో గత ఐదు రోజుల నుంచి వివాదం కొనసాగుతుండగా.. మంగళవారం రాత్రి గేట్లు తోసుకుంటూ తన అనుచరులు, మీడియా సభ్యులతో కలిసి మంచు మనోజ్ ఇంట్లోకి ప్రవేశించాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన మోహన్ బాబు ముందు మైక్ పెట్టిన ఒక జర్నలిస్ట్.. 'ఈ ఇష్యూపై మీరు ఏం చెప్తారు?' అని ప్రశ్నించారు. దాంతో సహనం కోల్పోయిన మోహన్ బాబు.. ఆ మైక్‌ను తీసుకుని జర్నలిస్ట్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో జర్నలిస్ట్ తలకి గాయమై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జర్నలిస్ట్‌పై దాడి తర్వాత మోహన్ బాబు కూడా అస్వస్థతకి గురై.. ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం గురువారం డిశ్చార్జ్ అయ్యారు. ఈ క్రమంలో ఇంటికి వెళ్లిన మోహన్ బాబు.. ఒక ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇందులో ఫ్యామిలీ వివాదంపై క్లారిటీ ఇవ్వడంతో పాటు జర్నలిస్ట్‌పై దాడి, దానికి గల కారణాన్ని కూడా మంచు మోహన్ బాబు వెల్లడించారు. దాడి ఘటనపై చింతిస్తున్నట్లు కూడా ఆయన చెప్పుకొచ్చారు. "మీడియాపై దాడి చేయాలని నేను అనుకోలేదు. ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది. మీడియా ముసుగులో నాపై దాడి చేసే అవకాశం ఉందని ఆలోచించా.. జర్నలిస్ట్‌కి తగిలిన దెబ్బకు నేను చాలా బాధపడుతున్నాను. ఆ మీడియా ప్రతినిధి నా తమ్ముడు లాంటివాడు.. అతని ఫ్యామిలీ గురించి నేను ఆలోచిస్తున్నాను. కానీ.. నా ఫ్యామిలీ గురించి ఆలోచించేది ఎవరు? నేను కేవలం సినిమాల్లో మాత్రమే నటిస్తాను. నిజ జీవితంలో నటించను.. ఆ అవసరం కూడా నాకు లేదు" అని మంచు మోహన్ బాబు వెల్లడించారు. 'నా ఇంట్లోకి చొరబడి నా ప్రశాంతతని దెబ్బతీశారు. ఒకవేళ నేను నా ఇంటి గేటు బయట అలా దాడి చేసి ఉంటే నాపై కేసులు పెట్టి అరెస్ట్ చేసుకోవచ్చు. అంతెందుకు నేనే పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోతా. మా కుటుంబంలోని సమస్యని పరిష్కరించుకోవడానికి ఎవరూ మధ్యవర్తులు అవసరం లేదు. మేము కూర్చొని మాట్లాడుకుని .. సమస్యని పరిష్కరించుకుంటాం" అని మంచు మోహన్ బాబు ధీమా వ్యక్తం చేశారు. "మీడియాలో కేవలం నేను కొట్టిన విషయాన్నే ప్రస్తావిస్తున్నారు. నిజమే.. నేను అలా కొట్టడం తప్పే. కానీ.. ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలి కదా? నేను ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. అవన్నీ వదిలేసి.. కేవలం కొట్టిన విషయాన్నే పదే పదే ప్రస్తావిస్తున్నారు" అని మంచు మోహన్ బాబు మండిపడ్డారు. జల్‌పల్లిలో ప్రైవేట్ బౌన్సర్లతో మంచు మనోజ్, మంచు విష్ణు అక్కడ భయానక వాతావరణ సృష్టించారు. దాంతో ఇప్పటికే ఈ ఇద్దరిపై సొంత పూచీకత్తుతో బైండోవర్ చేసిన పోలీసులు.. మోహన్ బాబుని కూడా విచారణకి పిలిచారు. కానీ.. తెలంగాణ హైకోర్టు నుంచి డిసెంబరు 25 వరకూ పోలీసుల విచారణ నుంచి మోహన్ బాబు మినహాయింపు తెచ్చుకున్నారు.



# ధరణి పోర్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత

## డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా నిలుపుదల

## డిసెంబర్ 16వరకు సేవలకు అంతరాయం

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

ధరణి పోర్టల్ సేవలకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక అప్డేట్ ఇచ్చింది. డిసెంబర్ 16వ తేదీ వరకు పోర్టల్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని ఓ ప్రకటనలో పేర్కొంది. డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 16వ తేదీ ఉదయం వరకు అప్ గ్రేడ్ ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుందని వివరించింది. ధరణి పోర్టల్ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీకి అప్పగించిన సంగతి తెలిసిందే. ఇదే విషయంపై ఇటీవలే మీడియాతో మాట్లాడిన మంత్రి పొంగులేటి.. కీలక విషయాలను వెల్లడించారు. నిపుణుల కమిటీ రిపోర్టు ఆధారంగా ధరణి పోర్టల్ ను ఎలా ప్రక్షాళన చేయాలని చూస్తున్నామన్నారు. ప్రజలకు మంచి జరిగేలా ధరణి పోర్టల్ లో మార్పులు చేస్తామని చెప్పుకొచ్చారు. 2020 ఆర్‌వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్ చట్టం తెస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని 9వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదిస్తామన్నారు. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్యులకు చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందన్నారు. అయితే రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలనేది స్థానికులు అభిప్రాయం అన్నారు.భూముల నిర్వహణకు సంబంధించి తెలంగాణలో కొత్త చట్టం రాబోతుంది. ఇప్పటికే 'ది తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్ బిల్-2024' ముసాయిదాను కూడా ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై ప్రజాభిప్రాయాలను సేకరించారు. ఇప్పుడు జరగబోయే%ॏ%.అసెంబ్లీ సమావేశాల్లో ఆర్వోఆర్ బిల్లు ప్రవేశపెట్టి%ॏ% ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. ఈ ముసాయిదా బిల్లు పేర్కొన్న వివరాల ప్రకారం%ॏ%.. ప్రతి భూకమతానికి తాత్కాలిక, శాశ్వత భూదార్ (ప్రత్యేక గుర్తింపు సంఖ్య) ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత రికార్డులను పరిశీలించి తాత్కాలిక సంఖ్య ఇస్తారు. సర్వే చేసిన తర్వాత శాశ్వత భూదార్ కేటాయిస్తారు. 2020లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్ట ప్రకారం%ॏ% చాలా ఇబ్బందులు ఉన్నాయి. అప్పీల్, రివిజన్ వ్యవస్థలు లేకపోవటంతో భూ యజమానులకు అనేక సమస్యలు ఏర్పడ్డాయి. కలెక్టర్లకు ఎక్కువ అధికారాలు ఉండటంతో క్షేత్రస్థాయిలోని అధికారులు ఏం చేయలేని పరిస్థితి ఉండేది. అయితే కొత్త చట్టంలో మూడంచెల అప్పిలేట్ అథారిటీలను నియమించనున్నారు. తహసీల్దారు, ఆర్డీవోల మ్యుటేషన్లపై అభ్యంతరాలను స్వీకరించే అవకాశం ఉంది.ఆర్వోఆర్ రికార్డుల్లో తప్పులుంటే వాటిపై మొదటి అప్పీలుపై రివిజన్ అధికారాలు కలెక్టర్ లేదా అదనపు కలెక్టర్‌కు ఇవ్వనున్నారు, ఇక రెండో అప్పీలుపై సీసీఎల్ఏకు, మూడో అప్పీలుపై ప్రభుత్వానికి చేసుకునే వీలు ఉంటుంది. కొత్త చట్టం ద్వారా పహాణీలను కూడా అప్డేట్ చేస్తారు. ఇందుకు సంబంధించి డిసెంబర్ 16వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.




# అణు విద్యుత్ ఉత్పత్తిలో ముందున్నాం

## 60 ఏళ్లలో సాధించలేనిది.. రెండు దశాబ్ధాల్లో సాధించాం

## వచ్చే పదేళ్లలో మూడు రెట్లు పెరగనున్న అణుశక్తి సామర్థ్యం

## కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్

## లోక్‌సభలో సమావేశాల్లో ప్రకటన

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12తెలుగు వెలుగు:**

భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్దమొత్తంలో ఆమోదం, పెరిగిన నిధుల కేటాయింపులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సహకారం, పరిమిత ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సహా అనేక కార్యక్రమాల వల్ల అణు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్దాల్లో సాధించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ రంగం వంటి వివిధ రంగాలలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఆయన థోరియంపై కూడా మాట్లాడారు. భారత్ దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ యురేనియంపై ఆధారపడం తగ్గించాలని చూస్తుందని.. అందుకే భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.గత 10 ఏళ్లలో భారతదేశం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు అయినట్లు, 2031-32 నాటికి మూడు రెట్లు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. 2031-32, 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.2014 తర్వాత రాజకీయ నాయకత్వం అందించిన ఎనేబుల్ పరిసరాలు కీలకంగా మారినట్లు వెల్లడించారు.



# ఏపీలో చాలా మంది అనర్హులకు పెన్షన్

## అనర్హుల నుంచి పెన్షన్ రికవరీ చేయండి

## ఏపీ సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

**అమరావతి,డిసెంబర్ 12తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్‌లో పెన్షన్ అణుబాంబు పేలేలా కనిపిస్తోంది. ప్రభుత్వం పెన్షన్ విషయంలో చాలా సీరియస్‌గా ఉంది. అనర్హులను పెన్షనర్ల జాబితా నుంచి తొలగించడమే కాదు.. వారికి ఇచ్చిన పెన్షన్ డబ్బులను కూడా వెనక్కి తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో చాలా మంది అనర్హులు పెన్షన్ తీసుకుంటున్నారన్న చంద్రబాబు.. ఇందుకోసం బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చారనీ, ఇలాంటి సర్టిఫికెట్లతో పెన్షనర్లుగా జాబితాలో చేరి, అక్రమంగా పెన్షన్ మనీ పొందుతున్నారని అన్నారు. ఇలాంటి వాళ్లందరి దగ్గరా పెన్షన్ మనీని రికవరీ చెయ్యాలని అధికారులకు చెప్పారు. సీఎం చంద్రబాబు మరో మాట కూడా అన్నారు. బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లపై చట్టపరంగా చర్యలు (ప్రాసిక్యూట్) తీసుకోవాలి అని అన్నారు. ప్రత్యేకంగా కొన్ని ఆస్పత్రుల నుంచే బోగస్ సర్టిఫికెట్లు వస్తున్నాయన్న చంద్రబాబు.. అలాంటి ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. మెడికల్ బోర్డుల నుంచి బోగస్ సమర్టిఫికెట్లు ఇస్తున్నారన్న చంద్రబాబు.. ఈ మొత్తం వ్యవస్థను సరిచెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనర్హులైన పెన్షనర్లను గుర్తిస్తుంది. వారిని పెన్షనర్ల జాబితా నుంచి తొలగిస్తుంది. ఈ కార్యక్రమం మార్చి 31, 2025 నాటికి పూర్తవుతుంది. ఇలా అనర్హులై, బోగస్ సర్టిఫికెట్లు సమర్పించి పెన్షన్ పొందిన వారిని గుర్తించడమే కాదు.. వారు తిరిగి ఆ పెన్షన్ మనీని చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించే అవకాశాలు ఉన్నాయి. అందువల్ల అనర్హులకు ఇకపై టెన్షన్ తప్పదు. వారు తిరిగి మనీ చెల్లించాలంటే.. వారికి ఎక్కడి నుంచి వస్తుంది? ఇది పెద్ద దుమారం రేగేలా ఉంది. అనర్హులు.. బోగస్ సర్టిఫికెట్లు ఇస్తే.. మరి అధికారులు ఎలా ఆమోదించారు? ఆ సర్టిఫికెట్లను పరిశీలించి, అవి బోగస్‌వి అని ఎందుకు గుర్తించలేదు? అధికారులు చేసిన తప్పు వల్ల.. ఇప్పుడు అనర్హులు పెన్షన్ పొందుతున్నట్లు అవుతోంది. ఇప్పుడు వారి నుంచి మనీ రికవరీ చెయ్యాలని ఆదేశిస్తే, అప్పుడు.. బోగస్ సర్టిఫికెట్లను ఆమోదించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే అధికారులు అనర్హులకు పెన్షన్లు ఇచ్చారని కూటమి ప్రభుత్వం అంటోంది. మరి అప్పటి అధికారులు ఎందుకు అనర్హులకు పెన్షన్ ఇచ్చారో, ఎందుకు అనర్హులను, అర్హులుగా గుర్తించారో చెప్పాలి.



# ఇలాంటి సినిమాలు మానసిక ఆరోగ్యానికి హానికరం!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎంటర్‌టెయిన్‌మెంట్ మీడియంలో ప్రధానమైనది సినిమా. వీటి ప్రభావం సమాజంపై ఎక్కువగా పడుతుంది. ఒకప్పుడు ఇంటిల్లిపాదినీ ఆకట్టుకునే సినిమాలు వచ్చేవి. కానీ ఇప్పుడు అలాంటి ఫ్యామిలీ సినిమాలు ఏడాదికి ఎన్నివస్తున్నాయి. ఇప్పుడు సినిమాల్లో కథలు ఎలా ఉంటున్నాయి? ఆ మధ్య వచ్చిన బిజినెస్ మ్యాన్ అనే సినిమాలో హీరో మాఫియాను ఓ వ్యాపారంలా మార్చి దేశ రాజకీయాలనే మార్చాలని చూస్తాడు. ఇందుకు గూండాయిజాన్ని వైట్ కాలర్ జాబ్‌లా కలరింగ్ ఇస్తాడు. ఇక సలార్ అనే సినిమాలో హీరో ముద్ర ఉన్న లారీలను ఆపేందుకు కస్టమ్స్ ఆఫీసర్లు, పోలీసులు వణికిపోతారు. కేజీఎఫ్‌లో హీరో కేంద్రప్రభుత్వాన్నే గడగడలాడిస్తాడు. నేరం చేయడం లోనూ స్టైల్ ఉంటుందని యువతలో క్రేజ్ నింపుతాడు. పుష్ప సినిమాల్లో ఎర్రచందనం ఎలా స్మగ్లింగ్ చేయాలో కొత్త వాళ్లకు క్లాసులు చెప్పినట్టుగానే ఉంటుంది. కొత్తగా వస్తున్న డ్రింకర్ సాయి అనే సినిమా ట్యాగ్ లైన్.. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్. ఇందులో బూతులు మాట్లాడటం.. ఎప్పుడూ తాగుతూ ఉండటం.. అమ్మాయిల వెంటపడటమే యువకుల లక్షణం అన్నట్టుగా చూపించారు. అంతి మంగా అన్ని సినిమాల్లోనూ కష్టపడకుండానే డబ్బు గుట్టలుగా వచ్చి మీద పడిపోవాలి..హీరో అనుకున్న అమ్మాయి అతడికి దక్కాలి. అందుకు ఏం చేయడానికైనా వెనుకాడొద్దు అన్న ఒకే ఒక సిద్ధాంతం కనిపిస్తుంది. మరి ఇలాంటి సినిమాల వల్ల సమాజానికి ఏం ఉపయోగం..? సినిమా లతో సమాజంలో పాజివిటీవీని పెంచకపోయినా ఫర్వాలేదు కానీ, నెగిటివిటీని పెంచుతుం డటమే ప్రస్తుతం వచ్చిన సమస్య.పన్నులు పెంచితే తప్పేమి..?సినిమా అంటే వ్యాపారం అవును.. అది ఎవరూ కాదనలేని సత్యం. సినిమాలు తీసేందుకు కోట్లలో ఖర్చు అవుతుంది. దానిని రాబట్టుకు నేందుకు ఎన్నోరకాల మ్యాజిక్కులు చేయాల్సి ఉంటుంది. అందు కని నరుక్కోవడాలు.. చంపుకోవ డాలతో హింసను మాత్రమే హైలైట్ చేయడం వల్ల సమాజానికి జరుగుతున్న నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు? కొంతమంది సినిమా పెద్దలు, ముఖ్యంగా మూవీ ఫిలాసఫర్ రామ్ గోపాల్ వర్మ అనేక మాధ్యమాల్లో మాట్లాడుతూ 'సినిమా నచ్చితే చూడండి.. లేకపోతే మానేయండి. అంతేకానీ, ఇలా తీయవద్దు.. అలా తీయవద్దు. అని చెప్పే అధికారం ఎవరికీ లేదు. సినిమా అనేది నిర్మాత, దర్శకుడు తయారుచేసిన ప్రొడక్టు. దాని ధర నిర్ణయించే అధికారం వారికే ఉంటుంది తప్ప మరెవరికీ ఉండదు. అందుకే సినిమా టికెట్ ధర రూ.10వేలు పెట్టినా నష్టం లేదు. ఇష్టమున్న వాళ్లే చూస్తారు.' అని కూడా సెలవిచ్చారు. నిజమే ఆ ఆర్యుమెంట్‌లో వాస్తవం ఉన్నది. మరి సమాజానికి నష్టం కలిగిస్తున్న అనేక వస్తువులపై ప్రభుత్వాలు భారీగా పన్నులు విధి స్తాయి. మరి వయలెన్స్ కంటెంట్ ఉన్న సినిమాలకు ఎందుకు రెండింతలు, మూడింతల పన్ను విధించవద్దు అప్పుడు ఆ పన్ను కట్టేందుకు సిద్ధమైనవాళ్లే వయలెన్స్ సినిమాలు తీస్తారు.చెడు విషయంలోనూ మానవీయ కోణమేనా?నిజానికి ప్రభుత్వాలు.. సినిమాలను కేవలం వందల కోట్లతో నిర్మించారు అన్న కోణంలోనో.. లేక ఆ పరిశ్రమలో వేలమంది పనిచేస్తున్నారు అన్న మానవీయ కోణంలోనో చూస్తుంటాయి. కానీ, సిగరెట్లు, మద్యం మనుషుల ప్రాణాలు తీస్తాయి కదా.. వాటిపై ఎక్కువగా భారీగా పన్నులు వేసినట్టే వయలెన్స్ సినిమాలకు కూడా దాన్ని వర్తింపజేయాలి. సినిమాలో ఉన్న స్టాండర్డ్స్ ఆధారంగా సెన్సార్ బోర్డు వాళ్లు సర్టిఫికెట్ ఇచ్చినట్టుగానే ప్రభుత్వం కూడా వయలెన్స్ ఆధారంగా పన్ను శ్లాబులు అమలు చేయాలి. అలా



చేయడం వల్ల సినీ పరిశ్రమ మూసివేయాల్సి వస్తుందని వాదనలు వస్తే.. సిగరెట్, మద్యం తయారీ పరిశ్రమలపై సైతం ఆంక్షలు తొలగించాలి. ఎందుకంటే ఆ పరిశ్రమల్లోనూ వేల మంది కార్మి కులు పనిచేస్తుంటారని మరిచిపోవద్దు. సినిమాల ప్రభావంతో నేరాలు పెరగడం.. గ్యాంగ్‌స్టర్ అనిపించుకునేందుకు యువకులు బహిరంగంగా హత్యలు చేయడం.. మారణాయుధాలతో వీడియోలు పోస్టు చేస్తున్న ఘటనలు నిత్యం కనిపిస్తూనే ఉన్నాయి.నేరాన్ని ప్రోత్సహించినా.. నేరమే!భారత రాజ్యాంగం ప్రకారం, నేరం చేయడమే కాదు.. నేరాన్ని ప్రోత్సహించినా నేరంగానే పరిగణిస్తారు. ఆ కోణంలో చూస్తే సినిమాల్లో నేరాలు చేయడాన్ని హీరోయిజంగా చూపించడం ముమ్మా టికీ తప్పే. అలాంటి సినిమాలపై నిషేధం విధించడం చట్టపరిధిలో లేకపోతే.. కనీసం అధిక పన్నులు విధించడం ద్వారా సమాజానికి కొంతైనా మేలు చేయవచ్చు. సిగరెట్, మద్యం ధరలు భారీగా పెంచడం వల్ల కనీసం కొంతమందైనా వాటికి దూరంగా ఉంటారు. అలాగే పన్ను భయంతో సినిమాల్లో కనీసం హింస కంటెంట్ తగ్గించే అవకాశాలు పెరుగుతాయి. అదే సమయంలో పాజిటివిటీ పెంచే సినిమాలకు అనేక రిబేట్లు ఇవ్వాలి. దీనివల్ల నిర్మాతల ఆలోచనా ధోరణిలోనూ మార్పు వచ్చే అవకాశం ఉన్నది.సినిమాల్లో నెగిటివిటీని తగ్గించాల్సిందే!నిజానికి ఎన్నో సినిమాలు ఫీల్ గుడ్ ఆంబియెన్స్‌తో ఉంటాయి. వాటిని చూసి సినిమా థియేటర్ నుండి బయటికి వచ్చినా మనస్సు ఆహ్లాదంగా ఉంటుంది. అయితే, మానసిక పరిశోధనల ప్రకారం మానవులు తాము చేయలేని అతీంద్రియ చర్యలను సినిమాల్లో చూసి మానసికంగా సంతోషపడతాడు. అందుకే ఫాంటసీ, సాధ్యం కాన్ని ÷టింగ్ సీక్వెన్స్‌లకు ఎప్పుడూ ప్రేక్షకాదరణ ఉంటుంది. అయితే, సినిమాల్లో చూపించే ఘటనలు నిజజీవితంలోనూ చేయాలి అనిపించేంత ఇంపాక్ట్ క్రియేట్ చేయడం వల్ల యువత నేరాల బాట పట్టే అవకాశం ఉన్నది. సినిమా ల ప్రభావంతో రియాలిటీకి, ఫాంటసీకి మధ్య ఉన్న తారతమ్యాన్ని యువత గుర్తించలేక పోతున్నది. కొన్ని సినిమాల్లో హీరో చేసే వయలెన్స్‌కి హీరోయిన్ పడిపోవడం చూపిస్తుంటారు. దాన్ని కొందరు మానసిక పరిపక్వత యువకులు కాపీ కొడుతూ అమ్మాయిల భద్రతకు ప్రశ్నార్థకంగా మారుతున్నారు. ఇలా ఎన్నో అంశాల్లో సినిమాలు యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి. సిగరెట్, మద్యం మనిషి ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో సినిమాల్లో హింస, నెగిటివిటీ మానసిక ఆరోగ్యానికి అంతే ప్రమాదకరం. ప్రభుత్వం దీనిమీద దృష్టిపెట్టాలి.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

## శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం

**తిరుమల, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించు కునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 15 కంపార్టుమెంట్లలో వేచియుండగా టోకెన్లు లేని వారికి 6 గంటల్లో సర్వదర్శనం కలిగిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 65,887 మంది భక్తులు దర్శించుకోగా 25,725 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.88 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో డిసెంబరు 13%శ్రీ% తిరుమంగై ఆళ్వార్ సాత్తుమొర జరుగనుంది. ఈ ఆలయంలో డిసెంబరు 4 నుంచి తిరుమంగై ఆళ్వార్ ఉత్సవం జరుగుతోంది. సాత్తుమొర సందర్భంగా డిసెంబరు 13న సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారు, తిరుమంగై ఆళ్వార్ ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# వైసీపీని వీడుతున్న ముఖ్యనేతలు

## అదే కోవలో భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్

**పశ్చిమగోదావరి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**



ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి కీలక నేతలు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నారు ఆ పార్టీ సీనియర్ నేతలు. ఏళ్లుగా ఆ పార్టీని అంటిపెట్టుకున్న నేతలు సైతం ఇప్పుడు ఆ పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. సిద్ధమవడం ఏంటి.. ఆల్రెడీ కొందరు ముఖ్య నేతలు పార్టీ వీడగా.. మరికొందరు పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. గురువారం ఉదయాన్నే మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అవంతీ శ్రీనివాస్ ఊహించని రీతిలో తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. ఇలా ఉండగానే మరో కీలక పరిణామం వైసీపీని భారీగా కుదిపేసింది. ఇదేకోవలో మరో నేత వైసీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. జగన్ పార్టీకి రాజీనామా చేసేందుకు భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొంతకాలంగా వైసీపీ కార్యక్రమాలకు గ్రంధి శ్రీనివాస్ దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే మరికొన్ని రాజీనామాలు ఉంటాయని వార్తలు వస్తున్నాయి. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఆ తర్వాత ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తారని వైసీపీలోనే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీన్ని బట్టి చూస్తే రాజీనామాలు ఇప్పట్లో ఆగే పరిస్థితి అయితే కనిపించట్లేదు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. వైసీపీ నేతల్లో అంతర్మథనం మొదలైనట్లుంది. గత ఐదేళ్ల పాలన దృష్ట్యా రాష్ట్రంలో పార్టీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారట. అందుకే.. పక్క చూపులు చూస్తున్నారట. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. ఇక కొందరు నేతలైతే అసలు పార్టీలో ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కీలక నేతలు ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే వైసీపీ దుకాణం త్వరలోనే బంద్ అవడం ఖాయం అని పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది.

# ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

## 12మంది మావోయిస్టులు మృతి

**బస్తర్, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.



# ఐటీలో విప్లవాత్మక మార్పులు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**



గూగుల్ ఒప్పందం రాష్ట్రానికి శుభ పరిణామం, ఐటీలో విప్లవాత్మక అభివృద్ధి నాంది అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఐటీ మంత్రి నారా లోకేష్ చేసిన కృషితో గూగుల్ కంపెనీ విశాఖపట్నానికి వస్తోందని తెలిపారు. ఏఐ రంగంలో ఏపీ తొలి అడుగు వేయబోతుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10వేలమందికి గూగుల్ ఎసెన్సిషియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌తో కీలక భాగస్వామిగా ఉంటామని ప్రఖ్యాత ఐటీ దిగ్గజం గూగుల్ ప్రకటించింది. విశాఖపట్నంలో గూగుల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) సేవలు అందించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (జీజీఏఐ) వైస్ ప్రెసిడెంట్ వికాశ్ కోలే బృందం సమావేశమైంది. చంద్రబాబు, లోకేశ్ సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చేశారు. పెట్టుబడులు ఏ స్థాయిలో పెట్టాలనుకుంటున్నారు, విశాఖ సహా రాష్ట్రంలోని ఇతర ప్రదేశాల్లో ఎక్కడెక్కడ తమ కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నారో వికాస్ వెల్లడించారు. ఈ నెల ఐదో తేదీన రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ చేసుకున్న ఒప్పందం, ఆ తర్వాత విశాఖలో వికాస్ పర్యటన గురించి చర్చ జరిగింది. అమెరికా పర్యటనలో గూగుల్‌ను మంత్రి లోకేశ్ సందర్శించడం, రాష్ట్రానికి ఏఐ సేవలు అందించాలంటూ ఆహ్వానించడం వంటి అంశాలూ ప్రస్తావనకు వచ్చాయి. రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తామని, త్వరలో వివరాలు వెల్లడిస్తామని వికాస్ వెల్లడించారు. మంత్రి లోకేశ్, సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఐటీ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్‌తో జరిపిన సంప్రదింపుల తర్వాత రాష్ట్రంతో వ్యూహాత్మకంగా కలసి ముందుకు వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో గూగుల్ కార్యకలాపాలను చేపట్టడం, అందునా విశాఖలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. రిలయన్స్, నిప్పాన్ స్టీల్స్, భారత్ ఫోర్బ్స్, టాటా గ్రూప్ వంటి సంస్థలు రాష్ట్రానికి రావడంపై చర్చ సాగింది.

# ప్లాన్ ఏలా చేయాలని చూపించటానికే భిక్షగాడి హత్య

## ఓంకార్ అకృత్యాలు వెలుగులోకి...

**అమరావతి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**



తాను బెదిరించి లొంగదీసుకున్న మహిళతో ఆమె భర్తను హత్య చేయించేందుకు ఓ వైసీపీ నేత అమాయకుడైన ఓ బిక్షగాడిని హత్య చేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెంకు చెందిన ఆ పార్టీ నేత దేవరకొండ నాగేశ్వరరావు అలియాస్ ఓంకార్ సాగించిన అకృత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇతని ఆరాచకాలపై బాధిత కుటుంబం ఈ నెల 2న గుంటూరు జిల్లా ఎస్పీని ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితులు ఫిర్యాదుతో నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఓ కేసు, మహిళా పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదు చేశారు. ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించిన తర్వాత కేసులైతే నమోదు చేశారు గానీ ఇంతవరకు నిందితుడిని అదుపులోకి తీసుకోలేదు. ఇప్పటికీ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బాధిత కుటుంబం నిర్వహించే దుకాణం వద్ద, ఇంటి సమీపంలో రెకీ నిర్వహిస్తుండటంతో ఆ కుటుంబం హడలిపోతోంది. బాధిత మహిళ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకలూరిపేట రోడ్డులో దుకాణం నిర్వాహకురాలిని లొంగదీసుకునేందుకుగానూ నిందితుడు నాగేశ్వరరావు తన అనుచరులతో మూడు దఫాలు దొంగతనాలు చేయించాడు. బాధిత మహిళ నగరంపాలెం స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసులు కూడా నమోదు చేశారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఓ మహిళను లొంగదీసుని వారు ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకొని ఆమెను బ్లాక్ మెయిల్ చేసి ఆమె ద్వారానే ఆమె భర్తను హత్య చేయించేందుకు ఆ వైసీపీ నేత కుట్ర పన్నాడు. ఇందుకు గానూ ఓ బిక్షగాడిని కడతేర్చాడు. భర్తను చంపకపోతే ఆమెను, ఆమె పిల్లల్ని చంపేస్తానంటూ బెదిరించాడు. ఎవరికి అనుమానం రాకుండా, చేతికి మట్టి అంటకుండా ఎలా చంపాలి అనేది ఆమెకు తెలియజెప్పడానికి ఏకంగా ఓ బిక్షగాడిని సైనెడ్ ఇచ్చి చంపేసినట్లు బాధిత మహిళ ఆరోపిస్తుంది. చిలకలూరిపేట వెళ్లే జాతీయ రహదారిపై కాటూరి మెడికల్ కళాశాల సమీపంలోని సర్వీసు రోడ్డులో ఓ బిక్షగాడు గోనె పట్టాలతో డేరా కట్టుకొని నివాసం ఉండేవాడు. దారిన వచ్చి పోయేవారు ఇచ్చే వాటితో కడుపు నింపుకునేవాడు. అయితే వైసీపీ నేత నాగేశ్వరరావు ఓ బంగారు షాపులో పనిచేసే వ్యక్తి వద్ద నుంచి సైనెడ్ తెప్పించి బిక్షగాడికి నీటిలో కలిపి తాగించాడు. దీంతో అతను చనిపోయాడు. ఈ మొత్తం వ్యవహారాన్ని తన సెల్ ఫోన్లో వీడియో తీసి ఆమెకు చూపించాడు. ఇదే విధంగా ఆమె భర్తను చంపాలని ఆమెను బెదిరించాడు. దీంతో భయపడిన మహిళ తన భర్తకు ఆహారంలో సైనెడ్ కలిపింది. అయితే ఆ ఆహారం నోట్లో పెట్టుకోగానే వికారంగా ఉండటంతో భర్త దానిని ఊసేశాడు. దీంతో ఏమాత్రం అనుమానం రాకుండా ఆమె వెంటనే ఆహార పదార్థాలను బయట పడేసింది. ఈ ప్రయత్నం విఫలం కావడంతో ఆ తర్వాత విజయవాడలో కుక్కలు పట్టుకునే వారి వద్ద నుంచి తీసుకొచ్చిన ఇంజక్షన్ ఆమెకు ఇచ్చి భర్త నిద్రపోయే సమయంలో చేయాలంటూ బెదిరించాడు. కానీ ఆమె ఇంజక్షన్ చేయలేకపోయింది. భర్తతో ద్విచక్ర వాహనంపై వచ్చే సమయంలో నీ చేతిలో ఉన్న సంచి కింద పడేసుకుంటే దానికోసం బండి ఆపుతాడని, ఆ సమయంలో తాము వచ్చి అతనికి ఇంజక్షన్ గుచ్చి వెళ్తామని చెప్పాడు. ఆ విధంగా చేయాలని నాగేశ్వరావు ఒత్తిడి తెచ్చినా బాధిత మహిళ అంగీకరించలేదు. దీంతో హత్య చేయడానికి నాగేశ్వరావు తన అనుచరులతో స్వయంగా రంగంలోకి దిగాడు.

# రాజమండ్రి నుంచి ఢిల్లీకి విమానసర్వీసులు

**అమరావతి,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

ఏపీలోని రాజమండ్రి నుంచి నేరుగా ఢిల్లీ, ముంబాయి విమాన సర్వీస్ గురువారం నుంచి ప్రారంభమయ్యింది. ఢిల్లీ నుంచి రాజమండ్రి మధురపూడి ఎయిర్‌పోర్టుకు మొదటిసారిగా వచ్చిన ఇండిగో ఎయిర్ బస్‌లో కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి రాజమండ్రికి వచ్చారు.ఈ సందర్భంగా విమానానికి వాటర్ కెనాన్లతో సిబ్బందితో స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఇంతకుముందు ఢిల్లీకి, విదేశాలకు వెళ్లాలంటే విజయవాడ, విశాఖ, హైదరాబాద్‌కు వెళ్లాల్సివచ్చేదని అన్నారు. ఇకపై ముంబాయి, ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి విదేశాలకు వెళ్లవచ్చని తెలిపారు. కాకినాడు ఎయిర్‌పోర్టు విషయంలో ల్యాండ్‌తో సహా ఫిజిబిల్టిని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ తిరుపతి, షిర్డీ, జైపూర్, గుజరాత్ రాష్ట్రాలకు, ప్రధాన నగరాలకు బిజినెస్ కనెక్టివిటీని పెంచడానికి అవకాశముందని అన్నారు. 2027లో రాజమండ్రి పుష్కరాలకు కూడా విమానశ్రయాలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు.



# వజ్రాల కిరీటాన్ని విరాళం ఇచ్చిన ముస్లిం కళాకారుడు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

మతసామరస్యానికి ప్రతీకగా ఓ ముస్లిం కళాకారుడు భక్తిని చాటుకున్నాడు. తమిళనాడులోని తిరుచ్చిలో గల ప్రఖ్యాత శ్రీరంగం రంగనాథర్ ఆలయానికి 600 వజ్రాలతో ప్రత్యేకంగా తయారు చేసిన కిరీటాన్ని విరాళంగా ఇచ్చారు. ముస్లిం అయిన జహీర్ హుస్సేన్.. భరతనాట్య కళాకారుడు. తన ప్రదర్శనల ద్వారా వచ్చిన మొత్తాన్ని కొద్దికొద్దిగా సేవ్ చేసి ఈ కిరీటాన్ని తయారు చేయించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుందర్ భట్టర్‌కు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జహీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. తనకు ముస్లిం, హిందూ, క్రిస్టియన్ అనే తేడా లేదని తెలిపారు. ఈ కిరీటాన్ని గోపాల్ దాస్ అనే కళాకారుడు రూపొందించినట్లు చెప్పారు. దీన్ని రూపొందించేందుకు దాదాపు ఎనిమిదేళ్లు పట్టినట్లు వెల్లడించారు. 3,169 క్యారెట్ల బరువున్న ఒకే రూబీ రాయితో ఈ కిరీటాన్ని తయారు చేసినట్లు చెప్పారు. ప్రపంచంలోనే ఈ రకమైన మొదటి కిరీటం ఇది అని తెలిపారు.



# సచివాలయంలో ఫేషియల్ రికగ్నేషన్

**హైదరాబాద్,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

తెలంగాణ సచివాలయంలో గురువారం నుంచి ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్ అమలులోకి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటలు దాటినా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఫేస్ రికగ్నిషన్‌కు సంబంధించి సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ఫేషియల్ రికగ్నేషన్ విధానంపైనే రోజువారి అటెండెన్స్ నమోదు చేయనున్నారు. గురువారం నుంచి అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఇది వర్తిస్తోంది. సచివాలయం ఉద్యోగుల అటెండెన్స్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం నుంచి ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్‌ను తప్పనిసరి చేసింది. అందులో భాగంగా ఇప్పటికే సచివాలయంలోని అన్ని విభాగాల్లో ఫేస్ రికగ్నిషన్ డిజిటల్ మిషన్లను ఏర్పాటు చేసింది. ఉద్యోగులకుసంబంధించిన ఐడీ నెంబర్లతో సహా ఫేస్‌లను మిషన్‌లో అధికారులు నమోదు చేశారు. గురువారం ఉదయం నుంచే ఉద్యోగులు తమ విధులకు హాజరయ్యే ముందు ఫేస్ రికగ్నిషన్ మిషన్‌లో తమ అటెండెన్స్ నమోదు చేసుకుని విధులకు హాజరవుతున్నారు. ఇక నుంచి ఉద్యోగుల అటెండెన్స్, వారి జీతభత్యాల చెల్లింపులు ఈ అటెండెన్స్ ద్వారానే జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగుల అటెండెన్స్ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో ప్రధానంగా రాష్ట్ర సచివాలయం పాలన విభాగానికి గుండెకాయ లాంటిది. అయితే కొంత మంది ఉద్యోగులు సమయానికి రావడంలేదని, ఇష్టానుసారంగా వస్తున్నారని, 12 గంటల వరకు కూడా కొంతమంది రావడం లేదని.. ఒక వేళ వచ్చినా.. సాయంత్రం 5 గంటలలోపే తిరిగి వెళ్లిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్.. మంత్రులు కొందరు తమ శాఖల్లోని ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉద్యోగులు సమయానికి రావడంలేదని తేలింది. అలా రాని ఉద్యోగుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ అమలులోకి తీసుకువచ్చింది. ఉద్యోగుల సమయపాలన సెక్రటేరియట్ భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఫేస్ రికగ్నేషన్ అమలు నిర్ణయం తీసుకుంది.



# మార్చి 1నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

## మార్చి 3నుంచి ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు

## పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసిన ఏపీ విద్యాశాఖ

**అమరావతి,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

ఏపీ ఇంటర్మీడియేట్ పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు కొనసాగనున్నాయని విద్యాశాఖ తెలిపింది. అలాగే మార్చి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ .. పరీక్షలు రాసే విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.



# పార్టీ కోసం పని చేసిన వారిని పట్టించుకోరా?

## తమకు సమాచారం ఇవ్వకుండానే ఫైనల్ చేస్తారా?

## సొంత పార్టీ నేతలపై జగ్గారెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

పార్టీ కోసం పని చేసిన వారిని, ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేసిన వారిని ఎవరూ పట్టించుకోరా? అని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సొంత పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐసీసీ కార్యదర్శి విష్ణు, దీపాదాస్ మున్షిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తాము సీనియర్లమని, తమను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కొత్త వారికి ప్రాధాన్యత ఇచ్చే విషయం ఖరారయ్యే వరకు తమకు సమాచారం ఇవ్వరా? అని నిలదీశారు. పార్టీ కోసం పని చేసిన వారిని, ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేసిన వారిని పట్టించుకోవాలన్నారు. అసలు విష్ణు ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్నారా? లేక వేరే రాష్ట్రానికి వెళ్లిపోయారా? అని నిలదీశారు. మెదక్ జిల్లాను తానే చూస్తున్నానని చెప్పిన విష్ణు ఎక్కడకు వెళ్లారని ప్రశ్నించారు. దీపాదాస్ కూడా తెలంగాణ రాష్ట్రానికే పని చేస్తున్నారా? వేరే రాష్ట్రానికి వెళ్లారా? అని చురక అంటించారు.



# సాంకేతికంగా అభివృద్ధి చెందే కొద్దీ అదే స్థాయిలో సవాళ్లు కూడా ఎదురవుతాయి.

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రోజు రోజుకు పురోగమిస్తున్న డిజిటల్ టెక్నాలజీ ఇందుకు తాజా ఉదాహరణ. మనం డిజిటల్ పథంలో పురోగమి స్తున్న కొద్దీ సైబర్ క్రైమ్స్ కూడా పెరిగిపోతున్నాయి. వివిధ రంగాల సంస్థలపై మాల్‌వేర్‌లతో దాడిచేస్తున్న చీకటి మూకలు ప్రగతికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ మేరకు ఇండియా సైబర్ థ్రెట్ నివేదిక తాజాగా ఆశ్చర్యపోయే విషయాలు వెల్లడించింది. దాని ప్రకారం గడిచిన ఏడాది కాలంలో భారత్‌లో దాదాపు 37 కోట్ల మాల్‌వేర్ దాడులు జరిగాయి. కృత్రిమ మేధ సపోర్టుతో రోజు రోజుకు ఇలాంటివి పెరిగి వ్యక్తిగత ప్రైవసీ ప్రమాదంలో పడుతుందను నిపుణుల విశ్లేషణలు కలవరపరుస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ మాల్‌వేర్ల తాకిడితో ఎక్కువగా సతమతమవుతున్నాయి. గత పరిశీలనల ప్రకారం దేశీయ కంపెనీలు వారానికి మూడు వేలకు పైగా సైబర్ దాడులు ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు! ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల డిజిటల్ వ్యవస్థల్లోకి చొరబడుతున్న నేరగాళ్లు కీలక సమాచారాన్ని కాజేసి అంగడి సరకుగా మార్చేస్తున్నారు. కంప్యూటర్లను స్తంభింపజేసి భారీగా డబ్బు గుంజుతున్నారు. వ్యక్తులనూ లక్ష్యా లుగా చేసుకుంటున్న సైబర్ బందిపోట్లు నిలువు దోపిడీలకు పాల్పడుతున్నారు! సైబర్ నేరగాళ్ల విజృంభణతో ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే భారత్ రూ.11,300 కోట్లు కోల్పోయింది. వెలుగు లోకి రాని ఘటనలనూ కలిపి లెక్కిస్తే నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది. దోచేసిన సొమ్మును కేటుగాళ్లు క్రిప్టో-టోలుగా మార్చి దేశం దాటిస్తున్నారు. స్టాక్ ట్రేడింగ్, పెట్టుబడుల పేరిట అమాయ కులను వారు తేలిగ్గా ఏమారుస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో విదేశీ మారక వర్తకం పేరిట ఒక వైద్యుణ్ని మోసగించి రూ.11 కోట్లు కొల్లగొట్టారు. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరిట అధికమవుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ప్రమేయం ఉందంటూ భాగ్యనగరంలో ఒక కుటుంబాన్ని బెదిరించిన సైబరాసురులు రూ.5.66 కోట్లు దోచేశారు. డిజిటల్ దొంగల చేతివాటానికి రాబోయే ఏడాదిలో భారతీయులు రూ.1.2 లక్షల కోట్లకు పైగా కోల్పోయే ప్రమాదముందని సైబర్ నేరాల సమన్వయ కేంద్రం అంచనా వేస్తోంది. 2033 నాటికి ఇండియా ఏటా లక్ష కోట్ల వరకు సైబర్ దాడుల



పాలబడుతుందని, 2047 నాటికి అవి అంతకు 17 రెట్లకు ఎగబాకవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని అడ్డుకోవడంలో అలసత్వం వహిస్తే- డిజిటల్ ఇండియాకు అది శరాఘాతమవుతుంది! ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో దాడి చేస్తున్న సైబర్ నేరగాళ్లను నిరోధించేందుకు దేశీయంగా నాలుగు శాతం కంపెనీలే సన్నద్ధంగా ఉంటున్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. అక్రమార్కులకు ఇదే అయాచిత వరమవు తోంది. వారివల్ల ముంచుకొస్తున్న ముప్పును అరికట్టాలంటే సంస్థలన్నీ సమర్థ సైబర్ భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాల్సిందే. ఇండియాలో సరిపడినంతగా సైబర్ సెక్యూరిటీ నిపుణులు లేకపోవడంతో సమస్య మరింతగా విషమిస్తోంది. దీన్ని గుర్తించిన కేంద్రం వచ్చే అయిదేళ్లలో అయిదు వేల మంది సైబర్ కమాండోలను సిద్ధం చేయాలని సంకల్పించింది. దాంతోపాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడమూ ప్రభుత్వాల బాధ్యత. ఎక్కడో నక్కి పంజా విసిరే సైబరాసురులు పోలీసులకు ఒక పట్టాన దొరకట్లేదు. ఒకవేళ పట్టుబడినా బెయిల్ రాగానే మాయమవుతున్నారు. మళ్లీ యథేచ్ఛగా పాత దందాలను కొనసాగిస్తున్నారు. సత్వర విచారణలతో నేరగాళ్లకు కఠిన శిక్షలు పడితేనే జనం సొమ్ముకు రక్షణ లభిస్తుంది.

# 18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారతీయుడు

## పిన్నవయస్సులో ఛాంపియన్‌గా అవతరించిన గుకేశ్

## గుకేశ్‌కు రాష్ట్రపతి, ప్రధాని అభినందనలు

## మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్

## గుకేశ్ పేరు సుస్థిరంగా నిలుస్తుందన్న ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 తెలుగు వెలుగు:**

భారత యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించాడు. చివరిదైన 14వ గేమ్‌లో చైనాకు చెందిన లిరెన్‌ను ఓడించిన గుకేశ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నాడు. అత్యంత చిన్న వయసులో 18 ఏళ్లకే గుకేశ్ ఈ ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. మొత్తం 14 గేమ్‌లలో గుకేశ్ 3, లిరెన్ 2 గేమ్‌లో విజయం సాధించారు. తొమ్మిది గేమ్‌లు డ్రా అయ్యాయి. ఈ క్షణం కోసం తాను పదేళ్లుగా కలలు కన్నానని గుకేశ్ అన్నాడు. తన కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈ విజయాన్ని తాను ఊహించలేదని, ఈ ఘనత సాధించగానే భావోద్వేగానికి లోనయ్యానన్నాడు. తన దృష్టిలో లిరెన్ నిజమైన ప్రపంచ ఛాంపియన్ అని పేర్కొన్నాడు. లిరెన్‌కు అతను ధన్యవాదాలు తెలిపాడు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచిన గుకేశ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఎక్స్ వేదికగా వారు ట్వీట్ చేశారు.



ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలిచినందుకు గుకేశ్‌కు హృదయపూర్వక అభినందనలు... మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్ చేశారు. గుకేశ్ విజయం చారిత్రాత్మకమైనది... ఎంతోమంది యువతకు ప్రేరణనిచ్చేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గుకేశ్ అద్భుతమైన విజయం సాధించారని ప్రశంసించారు. అతడి అసమాన ప్రతిభ, కృషి, సంకల్పాల ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. ఈ విజయం చెస్ చరిత్రలో గుకేశ్ పేరును సుస్థిరం చేయడమే కాకుండా లక్షలాది మంది యువతకు గొప్ప కలలు కనేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కాగా, చెస్‌కు, భారత్‌కు, డబ్ల్యుసీఏకు, తనకూ ఇది గర్వించదగ్గ విషయమని విశ్వనాథన్ ఆనంద్ పేర్కొన్నారు.

# అమెరికాలోని టెక్సస్ లో హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్

## కుప్పకూలిపోయి రెండు ముక్కలైన విమానం

**టెక్సాస్,డిసెంబర్ 12తెలుగు వెలుగు:**

అమెరికాలో దక్షిణ టెక్సాస్ హైవేపై బుధవారం ఓ చిన్న ట్విన్ ఇంజిన్ ప్రొపెల్లర్ విమానం మూడు కార్లను ఢీకొట్టింది. ఆ విమానం హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు ప్రయత్నించిన సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఒక చిన్న విమానం దక్షిణ టెక్సాస్ హైవేపై క్రాష్ ల్యాండింగ్ కు ప్రయత్నించింది. అంతకు ముందు తక్కువ ఎత్తులో ఎగురుతూ, రోడ్డుపై వెళ్తున్న పలు వాహనాలను ఢీ కొట్టింది. అనంతరం హైవే పై ఉన్న ఒక బ్రిడ్జిని ఢీ కొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో ఆ చిన్న విమానం రెండు ముక్కలైంది. విమాన శకలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడడంతో ఆ హైవే పై భారీగా వాహనాలు నిలిచిపోయి, ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.టెక్సాస్ లోని విక్టోరియాలోని స్టేట్ హైవే లూప్ 463పై మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలు కాగా, ముగ్గురికి ప్రాణాపాయం తప్పింది. నాలుగో వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక కేంద్రానికి తరలించారు. హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు ముందు విమానం తక్కువగా ఎగురుతూ పలు వాహనాలను ఢీకొట్టింది. విమానం ప్రమాదానికి ముందు రోడ్డుపైకి దిగుతున్న దృశ్యాలను సోషల్ మీడియా ఫుటేజీలో చిత్రీకరించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, పలువురికి గాయాలయ్యాయని విక్టోరియా పోలీస్ డిపార్ట్ మెంట్ డిప్యూటీ పోలీస్ చీఫ్ ఎలిన్ మోయా తెలిపారు. ఎమర్జెన్సీ రెస్పాండెంట్స్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సహాయం చేసి శిథిలాలను తొలగించారు. ఈ ప్రమాదంతో హైవేపై ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు దారితీసిన సంఘటనలను క్రోడీకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. నేషనల్ ట్రాన్స్పోర్టేషన్ సేఫ్టీ బోర్డు (ఎన్టీఎస్బీ)కి సమాచారం అందించి మరింత లోతుగా దర్యాప్తు చేయాలని భావిస్తున్నారు. ఆ విమానం క్రాష్ ల్యాండ్ కావడాన్ని కొందరు వాహనదారులు తమ స్మార్ట్ ఫోన్స్ లో చిత్రించి, సోషల్ మీడియా లో పోస్ట్ చేశారు. విమానం అకస్మాత్తుగా దిగడం, తరువాత కూలిపోవడం ఆశ్చర్యానికి గురిచేసిందని సాక్షులు వర్ణించారు. "అది అలా పడిపోవడం చూస్తే భయం వేసింది" అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక వ్యక్తి చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత తాను విమానం వద్దకు వచ్చానని, పైలట్ స్పృహలో ఉన్నాడని, కానీ అతడిని బయటకు తీయలేకపోయానని వివరించారు.



# కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

## మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు

## పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!

## దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12తెలుగు వెలుగు:**

దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం-1991కి సంబంధించి అనుకూలంగా, ప్రతికూలంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఆయనతోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అహ్వాద్, శరద్‌పవార్, మనోజ్ కుమార్ ఝా తదితరులు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్రం ప్రతిస్పందన తర్వాత ఇతర పార్టీలు రీజాయిండర్ దాఖలు చేయటానికి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విషయంపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ అంశానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లోనూ ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వరాదని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్ మసీదు అంశాలను ప్రస్తావించింది. కేంద్రం తన స్పందనను తెలియజేసే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. 1991 ప్రార్థనా స్థలాల చట్టం ఏదైనా ప్రార్థనా స్థలాన్ని మార్చటాన్ని నిషేధిస్తుంది. అయితే 1947 ఆగస్టు 15న ఉన్న ఏ ప్రార్థనా స్థలం ఏదైనా అలాగే కొనసాగేందుకు అనుమతిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రార్థనా స్థలాల చట్టం 1991ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అయితే విచారణ చేయకుండా ఆదేశాలు జారీ చేయరాదంటూ ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను హిందువుల తరఫున న్యాయవాదులు వ్యతిరేకించారు.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690